



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, పేద, బడుగు, బలహీన వర్గాల ఆత్మీయ నేత ఏ. రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు కుమార్ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు –శేరిలింగంపల్లి, నవంబర్ 7 (వార్తాప్రభ) :


సంపుటి : 23 | సంచిక : 222 | ది. 8-11-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఐదేళ్ల విధ్వంసంతో విద్యుత్ రంగానికి రూ.1,29,503 కోట్ల నష్టం

● గత ప్రభుత్వం విధ్వంసం చేసిన విద్యుత్ రంగాన్ని గాడిన పెడతాం ● ఆంబోతుల్లా సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై పోస్టింగులు పెడితే వదిలి పెట్టాలా? ● భావప్రకటన స్వేచ్ఛ అంటే అసభ్యకరమైన, అశ్లీల పోస్టులు పెట్టడమా? ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ● తాళ్లాయపాలెంలో రూ.505 కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన సీఎం ● రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ ప్రాజెక్టులకు వర్చువల్ గా సీఎం శంకుస్థాపన సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టే సైకోలను చట్టపరంగా శిక్షిస్తామని హెచ్చరిక








**అమరావతి,నవంబర్ 7 (వార్తాప్రభ) :** 'రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ వినియోగదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు శ్రీకారం చుట్టాం. మేం వచ్చాక భ్రష్టుపట్టిన అన్ని వ్యవస్థలను గాడిన పెడుతున్నాం. వారసత్వంగా వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నాం. 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని విధ్వంసం చేసింది. రూ.1.26 లక్షల కోట్లు విద్యుత్ రంగంలో అప్పులు చేశారు. దొరికినచోటల్లా అప్పులు తెచ్చారు. ప్రభుత్వ కార్యాలయాలు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులతో చేసుకున్న ఎంఓయూలు రద్దు చేసి వేధించారు. దేశం మొత్తం ఛీ కొట్టింది. దేశానికే పెట్టుబడులు రావని హెచ్చరించినా వినలేదు. సోలార్ ప్యానెల్ కు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఖర్చు చేయాల్సి ఉంది..కానీ ప్యానెల్స్ నుండి వచ్చే విద్యుత్ ను తీసుకోలేదు. దీంతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు డబ్బులు చెల్లించాల్సి వచ్చింది. రూ.9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. రూ.32 వేల కోట్లకు పైగా భారాన్ని వినియోగదారులపై మోపారు. నాటి శని ఇంకా కొనసాగుతుంది. విండ్ పవర్ వాడకపోవడంతో రూ.500 కోట్లు కట్టారు. హిందూజా వద్ద ఒప్పందం ప్రకారం కొనుగోలు చేయకపోవడంతో రూ.1,235 కోట్లు చెల్లించారు. కృష్ణపట్నం, వీటీపీఎస్ పూర్తి చేయకపోవడంతో ఇప్పుడు ఖర్చులు పెరిగాయి. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తి చేయకపోవడంతో దానికి కూడా ఇప్పుడు భారం పడుతోంది. దుర్మార్గులకు అధికారం ఇచ్చినందుకు పరిహారం ప్రజలు చెల్లించాల్సి వస్తోంది. ప్రజల సొమ్మును ఇష్టారీతిన దుర్వినియోగం చేశారు. రాబోయే ఐదేళ్లలో విద్యుత్ ఛార్జీలు పెంచబోం' అని సీఎం చంద్రబాబు అన్నారు. రాజధాని పరిధిలోని తుళ్లూరు మండలం తాళ్లాయపాలెంలో రూ.505 కోట్లతో నిర్మించిన 400/220 కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఇదే ప్రాంగణం నుండి రాష్ట్రంలో రూ.702 కోట్లతో నిర్మించిన 5 సబ్ స్టేషన్లు ప్రారంభించి, రూ.4,665 కోట్లతో చేపట్టనున్న 14 ఏపీ ట్రాన్స్ కో పనులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రసంగించారు.

**దేశంలోనే మొదటి సారి విద్యుత్ సంస్కరణలు..** 'నేను రాజకీయాల్లోకి రాకముందు రాష్ట్రంలో విద్యుత్ సరిగా ఉండేది కాదు. 1950లో కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో మాత్రమే కరెంట్ ఉండేది. కానీ ఇప్పుడు మన ఇంట్లోనే విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటున్నాం. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అసెంబ్లీలో విద్యుత్ కోతలపై చర్చలు జరిగేది. సమైఖ్య రాష్ట్రంలో కరెంట్ సరిగా లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ధర్నాలు చేసేవారు. వేసిన పంట ఇంటికి వస్తుందా లేదా అన్న అనుమానం కలిగేది. కానీ నాడు దేశంలోనే మొదటి సారి మన రాష్ట్రంలో సంస్కరణలు తీసుకొచ్చాం. దూరదృష్టితో తెస్తున్నామని చెప్తే విమర్శలు చేశారు. విద్యుత్ ఉంటేనే అభివృద్ధి, పేదరికం పోతుందని చెప్పి 1998లో సంస్కరణలతో పాటు రెగ్యులేటరీ కమిషన్ తెచ్చాం. కరెంట్ బిల్లులు కట్టలేదని నాటి పాలకులు రైతులను నిందించారు. సరిగ్గా ఆడిటింగ్ ఉండేది కాదు. కానీ మనం తెచ్చిన సంస్కరణలు దేశం మొత్తం అమలు చేసింది. 2004లో దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ సాధించాం... ఎంత మందికి కనెక్షన్లు కావాలన్నా ఇచ్చి లో-ఓల్టేజ్ లేకుండా చేశాం. మళ్లీ 2014లో ముఖ్యమంత్రి అయ్యే నాటికి 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంది. వ్యవసాయానికి కూడా సరిగ్గా విద్యుత్ ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఆ ఇబ్బందులన్నీ అధిగమించి 4 నెలల్లోనే కోతల్లేని విద్యుత్ అందించాం. తలసరి విద్యుత్ వినియోగాన్ని, ఉత్పత్తిని పెంచాం. మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చడంతో పాటు ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. మనకు వరంగా భగవంతుడు సూర్యరశ్మి ఇచ్చాడు... సోలార్ పెట్టుకుంటే విద్యుత్ ను వినియోగించుకుని తక్కువ మోతాదులో బిల్లులు పొందవచ్చు.

## ఇది మొండి ప్రభుత్వం కాదు.. వినే ప్రభుత్వం..

● పంచాయతీల సమస్యలు వినేందుకు ప్రతి నెలా సమావేశం ● పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘాల ప్రతినిధులతో సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**విజయవాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** 'గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని ఇష్టానుసారం నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలన, సుపరిపాలనకు చోటు లేకుండా చేసింది. ఆర్థిక విచ్చలవిడితనంతో పంచాయతీల పట్ల బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారు. సర్పంచులకు విలువ లేకుండా చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చాయి. దీనిని సరిచేయడానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం అవసరం. ఆయన అనుభవంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో గ్రామీణ వ్యవస్థ బలోపేతానికి పెద్ద పీట వేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్నది మొండి ప్రభుత్వం కాదు.. ఇది వినే ప్రభుత్వం.. బలంగా ఉండాల్సిన చోట బలంగా ఉంటుంది.. మెత్తగా ఉండాల్సిన చోట మెత్తగా ఉంటుందని తెలిపారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం నాయకులతో సమావేశం అయ్యారు. సంఘం సభ్యులు పంచాయతీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పవన్ కళ్యాణ్ ముందు ఉంచారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "అధికారంలోకి రాక ముందు నుంచే పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం దిశగా ఆలోచనలు చేశాము. ఎన్నో సదస్సులు నిర్వహించాము. దేశంలో 70 శాతం ప్రజానీకం పల్లెల్లోనే ఉంటారు. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి ఆకాంక్షల మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాము. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికే ముందుకు తీసుకువెళ్తున్నాము. సర్పంచుల నుంచి వచ్చిన డిమాండ్లలో మొదట కీలకమైన వాటిని పరిష్కరించుకుంటూ వెళ్తున్నాము. ఒకటికి పదిసార్లు చెప్పించుకునే పరిస్థితి లేకుండా చూస్తున్నాము. దేశంలోనే కేరళ పంచాయతీరాజ్ వ్యవస్థ బలమైనది. అక్కడ పని చేసిన ఐఏఎస్ అధికారి కృష్ణ తేజ అనుభవాన్ని వాడుకునేందుకు వీలుగా ఆయన్ని డిప్యుటేషన్ మీద ఇక్కడికి తీసుకువచ్చాము. శాఖలో అధికారులు అంతా పంచాయతీరాజ్ వ్యవస్థను బలంగా ముందుకు తీసుకువెళ్లాలన్న ఆకాంక్ష కలిగిన వారే.

**పల్లె వనం ద్వారా పంచాయతీల ఆదాయం పెంపు..** గ్రామాల్లో ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంచేందుకు ఇప్పటికే పల్లెవనం కార్యక్రమానికి రూపకల్పన చేశాము. ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పోషించేందుకు పల్లెవనం ప్రారంభించాము. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల ఆదాయం పెంచడంతో పాటు భూ ఉపరితల ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. మన దేశం ఏటా 20 వేల కోట్ల మెట్రిక్ టన్నుల పైచిలుకు కలప దిగుమతి చేసుకుంటోంది. మన దేశ అవసరాలకు సరిపడా కలప మనమే పెంచుకోగలిగే విధానాన్ని రూపొందిస్తున్నాము. వెదురు పెంపకంతో పాటు బయో డీజిల్ తీసే మొక్కలకు ప్రాధాన్యత ఇస్తున్నాము. ప్రతి పంచాయతీ కలప పెంచే లక్ష్యాలను నిర్దేశిస్తాము. దీంతో పంచాయతీల ఆదాయం పెరగడంతో పాటు పర్యావరణానికి ఉపయోగకరంగా ఉంటుంది.

**పంచాయతీల ఖాతాలు ఫ్రీజ్ చేసే పద్ధతిని తీసివేశాం..** గత ప్రభుత్వం 12, 900 పంచాయతీలకు సంబంధించిన రూ. 8,629 కోట్ల నిధులను వివిధ మార్గాల్లో మళ్లించింది. వాటిని తిరిగి పంచాయతీ ఖాతాలకు జమ చేయాలని సర్పంచులు అడిగారు. ఈ అంశాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ దృష్టికి తీసుకువెళ్తాము. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 750 కోట్లు త్వరలోనే పంచాయతీల ఖాతాలకు జమ అవుతాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు వచ్చే నిధులను వేరు వేరు మార్గాలకు మళ్లించడం లేదు. ఏ పంచాయతీ నిధులు అక్కడే వినియోగం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము. ఇప్పటికే పంచాయతీల ఖాతాలు ఫ్రీజ్ చేసే పద్ధతిని తీసివేశాము. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉన్నారు. గత ప్రభుత్వంలో కేంద్ర ఇచ్చిన నిధులు కూడా దారి మళ్లించేసుకున్నారు. పంచాయతీలకు రూపాయి కూడా ఇవ్వలేదు అని సర్పంచులు చెబుతున్నారు. గత పాలకులు తీసుకున్న నిర్ణయాలకు జవాబుదారీతనం లేదు. పాలసీలు అమలు చేయకుండా నిధులు ఇష్టారాజ్యంగా వాడేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కేబినెట్ లో చర్చిస్తాము.

**వాలంటీర్లను గత ప్రభుత్వం మోసం చేసింది..** గ్రామ వాలంటీర్లు, సచివాలయాలు పంచాయతీలకు సమాంతర వ్యవస్థలా తయారయ్యాయన్న అభిప్రాయం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులంతా ముక్తకంఠంతో చెబుతున్నారు. వాలంటీర్ వ్యవస్థ వేరు. సచివాలయ వ్యవస్థ వేరు. వాలంటీర్లకు మేలు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. జీతాలు పెంచుదామంటే జీవోలు ఎక్కడా కనబడడం లేదు. గత ప్రభుత్వం వారిని మోసం చేసింది. వాళ్లు ఉద్యోగంలో ఉన్నట్లు రికార్డులు ఉంటే ఆ వ్యవస్థను రద్దు చేయవచ్చు. కానీ వాళ్లు అసలు వ్యవస్థలోనే లేరు. ఇదో సాంకేతిక సమస్య. సర్పంచులు, స్థానిక సంస్థల ప్రతినిధుల గౌరవ వేతనం పెంచే అంశం పరిశీలనలో ఉంది. గ్రామ సభలు ఇంకా ప్రభావవంతంగా నిర్వహించాలి. తూతూ మంత్రంగా కాకుండా గ్రామ ప్రజలందరు అందులో భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

## వైసీపీ హయాంలో మహిళల మానప్రాణాలు పోతుంటే జగన్ ఏం చేశారు?

● వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో హోంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి, నవంబర్ 7 (వార్తాప్రభ) :** సోషల్ మీడియా పేరుతో మహిళలను నోటికొచ్చినట్లు మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదంటూ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకొచ్చి దోషులను శిక్షించితీరుతామని ఆమె స్పష్టం చేశారు. పరదాలు కట్టుకుని ప్రజల్లోకి వచ్చినప్పుడు ప్రజాస్వామ్యం ఖూనీ కాలేదా అంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని హోంమంత్రి అనిత సూటిగా ప్రశ్నించారు. రాజకీయ ముసుగులో వైసీపీ రౌడీలు, గూండాలు, సైకోలతో మహిళల పై నీఛాతినీఛంగా మాట్లాడించిన చరిత్ర జగన్ ది అంటూ విమర్శించారు. తన సొంత తల్లి, చెల్లిపైనా తప్పుడు రాతలు,పోస్టులు పెట్టినా కనీసం పౌరుషం రాని వ్యక్తి జగన్ అన్నారు. ఇప్పటికీ తన మనుషులే తన చెల్లెల్లైన షర్మిల, సునీతపైనా నీఛంగా మాట్లాడుతున్నా స్పందించలేదంటూ ఆమె మండిపడ్డారు. పార్టీలు, ప్రాంతాలు, కుల, మతాలకు అతీతంగా మహిళల గురించి పోస్టులు పెట్టి పైశాచిక ఆనందం పొందే వారిపై ఉక్కుపాదం మోపుతామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

**తనపై పెట్టిన పోస్టులపై హోంమంత్రి అనిత భావోద్వేగం..** ఏపీలో శాంతి భద్రతలు క్షీణించాయని, ప్రజాస్వామ్యం లేదని మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని హోంమంత్రి అనిత వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు సూచించారు. ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం, మహిళలపై జరిగిన దారుణాలు ప్రజలు మరిచిపోలేదన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన అనేక మందిపై కేసులు పెట్టారని ఆమె గుర్తు చేశారు. అమరావతి మహిళా రైతులపై నీచాతి నీచంగా మాట్లాడారని, కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి వెళ్తున్న వారిని పోలీసుల బూటుకాలుతో తన్నించినపుడు ప్రజాస్వామ్యం ఖూనీ కాలేదా అని ప్రశ్నించారు. రాజకీయాల ముసుగులో క్రిమినల్స్‌కు వైఎస్ జగన్ వంత పాడుతున్నారని ఆమె విమర్శించారు.

## దేవాదాయ శాఖలో త్వరలో 500 పోస్టుల భర్తీ

● ఆలయాల్లో ఓంకారాలు, దేవతా మూర్తుల వేద మంత్రోచ్ఛారణ నిరంతరం వినిపించాలి ● మంత్రి ఆనం రామనారాయ రెడ్డి



**విజయవాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** దేవాదాయ శాఖలో ఖాళీగా ఉన్న వివిధ క్యాడెర్లలోని అధికారులు, అర్చకులకు సంబంధించి 500 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నామని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. గొల్లపూడిలోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం రాష్ట్రంలోని దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవాదాయ శాఖలో చాలా కాలంగా ఖాళీగా ఉన్న అర్చక విభాగం, పరిపాలనా పరమైన విభాగంలో సిబ్బందిని నియమించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవాలయాలన్నీ పరిశుభ్రత, ఆధ్యాత్మికతలో కళకళలాడేట్లుగా అధికారులందరూ పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆలయానికి ఒక చరిత్ర ఉందని దానిని కాపాడే విషయంలో నిర్లిప్తత ఉండకూడదన్నారు. కార్తీక మాసంలో నిర్దేశించిన ప్రాంతాల్లో చతుర్వేద సభలు నిర్వహించాలని, అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గడచిన నాలుగు నెలల కాలంలో దేవాదాయ శాఖలో అనేక మార్పులు తీసుకుని వచ్చామని, ఇంతవరకు దేవాదాయ శాఖ అంటే చాలా చిన్నదిగా భావించే అందరి భ్రమలను తొలగిస్తూ ఈ శాఖ ఎంతో గొప్పది అనే విధంగా పేరు సాధించామని, ఈ పేరు చిరకాలం నిలిచిపోయేలా అధికారులందరూ సమిష్టిగా పనిచేయాలన్నారు. 50 వేలకు పైబడిన ఆదాయం ఉన్న దేవాలయాల్లోని అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలు ఉండేలా నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తుకు తెస్తూ, దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో అదనంగా ఇద్దరి సభ్యులను నియమించాలన్న నిర్ణయానికి సంబంధించిన ఆర్డినెన్స్ త్వరలో జారీ అవుతుందన్నారు. నిర్దేశిత కాలపరిమితితో, స్పష్టమైన మార్గదర్శకాలతో సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ ను వెలువరిస్తామన్నారు.

## ఎమ్మార్పీ ఉల్లంఘనలు, బెల్టు షాపుల్ని ఉపేక్షించొద్దు

● తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష తప్పదనే సంకేతాలివ్వాలి ● కల్తీ మద్యం రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేద్దాం ● తక్కువ ధరకే మద్యంతో పాటు.. మద్య నిషేధానికీ కృషి చేయాలి ● ఎక్సైజ్ సిబ్బందితో సమీక్షా సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర



**మంగళగిరి,నవంబర్ 7 (వార్తాప్రభ) :** మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ఉల్లంఘనలు, బెల్టు షాపుల ఏర్పాటును సహించేది లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. మంగళగిరిలోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో మద్యం షాపుల నిర్వహణపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. కొత్త మద్యం పాలసీ అమలు, షాపుల కేటాయింపును పారదర్శకంగా అమలు చేసినందుకు అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. 3396 మద్యం షాపుల కేటాయింపులో ఎక్కడా ఎలాంటి వివాదాలకు తావులేకుండా చేయడం సంతోషకరం అన్నారు. గత కొద్ది రోజులుగా మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ఉల్లంఘనలు, బెల్టు షాపుల ఏర్పాటుపై వస్తున్న ఆరోపణలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవలని సూచించారు. బెల్టు షాపుల ఏర్పాటు చేసినట్లు తేలితే ఎంతటివారినైనా ఉపేక్షించొద్దన్నారు. ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తిస్తే భారీ జరిమానాలతో పాటు కఠినమైన చర్యలు తప్పవని, మాట వినకుంటే షాపు లైసెన్సు కూడా రద్దు చేస్తామనే హెచ్చరిక ప్రతి షాపు నిర్వాహకులకు తెలియజేయాలి. ప్రజారోగ్యం సంక్షేమమే ధ్యేయంగా మద్యం పాలసీని అమల్లోకి తీసుకొచ్చాం. మద్యం అమ్మకాలలో ఎలాంటి కల్తీని ఉపేక్షించేది లేదని, బెల్టు షాపులను పూర్తిగా కట్టడి చేయాలని సూచించారు. కల్తీ మద్యం నివారించడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకున్నాం. ప్రాథమిక స్థాయిలో ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్‌పై ఇప్పటి వరకు 6 పారామీటర్స్ ప్రకారం పరీక్షలు జరుగుతుండగా.. ప్రస్తుతం వాటిని 13కు ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఇప్పటి వరకు బాటిలింగ్‌కి సిద్ధంగా ఉన్న విస్కీ, బ్రాందీ, వోడ్కా, రమ్‌లో ఆల్కహాల్ శాతాన్ని మాత్రమే పరీక్షిస్తుండగా.. ఇకనుండి తొమ్మిది రకాలుగా పరీక్షించాలని నిర్ణయించాం. ఈ పరీక్షలకు గ్యాస్ క్రోమోటోగ్రఫీ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చాం. బి ఐ ఎస్ మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎక్సైజ్ ల్యాబుల్లో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని అధికారుల్ని సూచించారు. ముఖ్యంగా బెల్టు షాపులు, ఎమ్మార్పీ ఉల్లంఘనలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కల్తీ మద్యం రహిత రాష్ట్రంగా మార్చేలా చూడాలని అధికారులను సూచించారు. మద్యం వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో డీ అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసి వీలైనంతగా మద్య వినియోగాన్ని నియంత్రించాలని మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను సూచించారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, ఎక్సైజ్ డైరెక్టర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, అడిషనల్ కమిషనర్స్, జాయింట్ కమిషనర్స్, డిప్యూటీ కమిషనర్లు, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## మిజోరామ్ ప్రజల ఆదర్శవంతమైన జీవన విధానాన్ని ప్రపంచానికి చాటండి

● ఆంధ్రప్రదేశ్ పర్యాటకులతో గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు ● గవర్నర్ ఆహ్వానం మేరకు అచార్య యార్లగడ్డ నాయకత్వంలో పర్యటన ● మిజోరామ్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక ప్రసంగం చేయనున్న అచార్య యార్లగడ్డ



**మిజోరామ్,నవంబర్ 7 (వార్తాప్రభ) :** మిజోరామ్ ప్రకృతి సౌందర్య విశేషాలను, పర్యాటక అంశాలను ఇక్కడి ప్రజల ఆదర్శవంతమయిన జీవన విధానా న్ని లోకానికి తెలియ చెప్పాలని మిజోరామ్ గవర్నర్ కంభంపాటి హరి బాబు పిలుపు నిచ్చారు. ఎంతో ప్రశాంత రాష్ట్రంగా నీతి, నిజాయితీతో వ్యవహరించే ప్రజలు కలిగిన ప్రాంతంగా మిజోరామ్ ఉందన్నారు. గవర్నర్ హరిబాబు ఆహ్వానం మేరకు విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్య క్షుడు, పద్మభూషణ్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ నుండి 16 మంది సభ్యులతో కూడిన పర్యాటక బృందం 5 రోజుల పర్యటనకు మిజోరామ్ వచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ పర్యాటక పరంగా మిజోరామ్ ఎంతో ఆకర్షణీయ రాష్ట్రమని, ఇక్కడి ప్రజలు వినయ సంపన్నులని వివరించారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల లో అమ్మకం దారుడు లేకుండా దుకాణాలు వుంటాయని ఎవరికి వారు కావలసిన వస్తువులు తీసుకుని నగదు అక్కడ పెట్టి వెళ్లిపోతుంటారని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ లో పోలీసులు లేకుండా ప్రజలే స్వీయ నియంత్రణ పాటిస్తారని, ఎన్నికలలో బ్యానర్లు, లౌడ్ స్పీకర్లు, సభలు వుండవని, ఎవరంతట వారు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకుంటారని గవర్నర్ అన్నారు. ఘర్షణ వాతావరణం కనిపించదని, ప్రజలు ప్రశాంత జీవితాన్ని కోరుకుంటారని నిజానికి ఈ విషయాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు తెలియవన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి మిజోరామ్ వెళ్లిన బృందానికి గవర్నర్ హరిబాబు రాజభవన్ అతిధి గృహం లో వసతి ఏర్పాటు చేయటమే కాక, వివిధ ప్రాంతాల పర్యటనకు అవసరమైన రవాణా సౌకర్యాలను సమకూర్చారు. ప్రత్యేకంగా వీరికి రాజభవన్ దర్బార్ హాలులో ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. బృందం సభ్యులు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహూకరించి. గవర్నర్ దంపతులను సత్కరించగా అతిధులందరికి గవర్నర్ దంపతులు మిజోరామ్ సాంప్రదాయ ఉత్పత్తులను బహుకరించారు. వీరికి అవసరమైన వసతి, భోజన ఏర్పాటులను గవర్నర్ సతీమణి జయశ్రీ వ్యక్తిగతంగా పర్యవేక్షించి, మహిళల తో ప్రత్యేకంగా సమావేశమై విభిన్న విషయాలను తెలుసుకున్నారు. మిజోరామ్ విశ్వవిద్యాలయంలో వున్న తెలుగు విధ్యార్థులు, అధ్యాపకులు, అక్కడి హిందీ విభాగంలోని ఆచార్యులతో అచార్య యార్లగడ్డ ప్రత్యేకంగా సమావేశమై ప్రసంగించేలా గవర్నర్ ప్రత్యేక ఏర్పాట్లు చెయ్యటం విశేషం.

**వార్తాప్రభ - పంచాంగం**

**8-11-2024 శుక్రవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : సప్తమి 11:57 వరకు
నక్షత్రం : ఉత్తరాషాఢ 12:03 వరకు
వర్జ్యం : 05:00 నుండి 05:35 వరకు
దుర్ముహూర్తం : 08:24 నుండి 09.09 వరకు
రాహుకాలం : 10.34 నుండి 02:00 వరకు
మంచి సమయం : 07.00 నుండి 11.00 వరకు
సూర్యోదయం : 6:18 కి
సూర్యాస్తమయం : 5:42 కి

## ఆర్టీసీ బస్సు , బైక్ ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు

● మానవత్వం చాటుకున్న చంద్రగిరి పోలీస్ కానిస్టేబుల్ చిరంజీవి

**చంద్రగిరి,నవంబర్ 7 (వార్తాప్రభ) :** చంద్రగిరి మండలం, కళ్యాణి డ్యాం మలుపు వద్ద గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగినది. చెట్టేవారి పాలెంకు చెందిన గోపి, భాకరాపేట నుండి తిరుపతికి వెళుతున్న సమయంలో, తిరుపతి నుండి పీలేరుకు వెళు_న్న పల్లెవెలుగు ఆర్టీసీ బస్సు కళ్యాణి డ్యాం మలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గోపి కుడికాలు, కుడి చేతికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో అతను రోడ్డు మీద సొమ్మసిల్లి పడిపోయాడు.

# పెడన ప్రాంతానికి 48.64 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు

● వర్చువల్ పద్ధతిలో పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి





**పెడన,నవంబర్ 7 (వార్తాప్రభ) :** ఆక్వా రైతులకు రక్షణగా వారికి ఎలాంటి విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా విమానాశ్రయ భవిష్యత్తు అవసరాలకు ముందస్తు ప్రణాళిక బద్ధంగా కృష్ణాజిల్లా పెడన, గన్నవరంలలో అధునాతన విద్యుత్ సబ్స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీలోని పలు విద్యుత్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం రు.48.64 కోట్లతో పెడన 132 కేవి విద్యుత్ స్విచ్చింగ్ కేంద్రం నిర్మాణానికి, మరియు రు.30.65 కోట్లతో 11/132 కెవి గన్నవరం (ఎయిర్ పోర్ట్ ) విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి తోటమూల విద్యుత్ ఉపకేంద్ర ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అమరావతి నుండి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కృష్ణా జిల్లాలో 2 సబ్ స్టేషన్ల ఏర్పాటు వల్ల నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందించేందుకు వీలవుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ పెడన గన్నవరంలలో విద్యుత్ సబ్స్టేషన్ల ఏర్పాటు, వాటి ప్రయోజనాలు ము-ఖ్యమంత్రికి వివరిస్తూ ఇంతకుముందు మచిలీపట్నం- పామర్రు ఎక్కువ దూరం పవర్ ట్రాన్స్మిషన్ వల్ల పెడన ప్రాంతంలో ఓల్టేజ్ సమస్యలు ఏర్పడేవన్నారు. పెడన ప్రాంతంలో4 వేల మంది ఆక్వా రైతులు ఉన్నారని లో వోల్టేజ్ వల్ల మోటార్లు కాలిపోయి విద్యుత్తు సమస్యలు ఎదుర్కొనే వారని అన్నారు. 132 కేవీ పెడన స్విచ్చింగ్ స్టేషన్ ఏర్పాటు వల్ల లో వోల్టేజ్ సమ-స్యలు తొలగి పోవడంతోపాటు, 54 వేల ఇళ్లకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతామని అన్నారు. రానున్న రోజుల్లో మచిలీపట్నం పోర్టు, ఇండస్ట్రియల్ విద్యుత్ అవసరాలకు ఈ సబ్ స్టేషన్ వల్ల ఎంతో ఉపయోగం ఉందన్నారు. గన్నవరం 132 కె.వి సబ్స్టేషన్ ఏర్పాటుతో 3 మండలాల్లో 3.5 లక్షల మంది వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. అంతేకాకుండా అంతర్జాతీయ విమానాశ్రయంకు ఒక ఫీడర్ కేటాయించడంతో విద్యుత్ సమస్య లేకుండా ముందుగా ప్లాన్ చేయడం హర్షనీయమన్నారు. అంతే కాకుండా వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా చేయగలుగుతామన్నారు. ప్రస్తుత భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందుగానే ప్రణాళికాబద్ధంగా సబ్స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సబ్స్టేషన్లు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించడం ఈ ప్రాంతంలో విద్యుత్ రంగానికి మహర్దశ అని అన్నారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన నియోజకవర్గంలో 132 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బంటుమిల్లి కృత్తివెన్ను, పెడన మండలాలకు లో వోల్టేజీ సమస్యల ఇబ్బందులు తొలగుతాయన్నారు. అనంతరం రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్తు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెడనలో గన్నవరంలో విద్యుత్ సబ్స్టేషన్లు ఏర్పాటు వల్ల రైల్వే లైను విద్యుత్ సరఫరాకు, రాబోయే బందరు పోర్టు విద్యుత్ అవసరాలకు భవిష్యత్తులో ఎయిర్పోర్ట్ అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఇ సత్యానందం ఏపీ ట్రాన్స్కో ఎస్ఇ భాగ్యరాజ్ నడుపూ-రు సర్పంచ్ చీర్ల అనూష స్థానిక నాయకులు బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను ) జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్ సలపాటి వీరప్రసాద్ శీరం ప్రసాద్ యక్కల శ్యామలయ్య వాహబ్ ఖాన్ వరుదు రామకృష్ణ కట్టా సతీష్ పంద్రాజు లక్ష్మణ పరసా జితేంద్ర బెజవాడ నాగరాజు పరసా చిన్నా కూనపరెడ్డి రంగయ్య నాయుడు విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా అగ్నిమాపక అధికారిగా సాయి రాజేష్ బాధ్యతలు స్వీకరణ..



**కాకినాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా అగ్నిమాపక అధికారిగా పి.వేంకట సాయి రాజేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళంకు చెందిన ఆయన 2022బ్యాచ్ గ్రూపు-1 అధికారిగా రాష్ట్ర అగ్నిమాపక శాఖకు ఎంపిక య్యారు.పదవ తరగతి వరకు శ్రీకాకుళంలో,ఇంటర్మీడియట్, బిటెక్ వరకు హైదరాబాద్ లో చదివానని, గ్రూపు-1ఎంపిక అనంతరం సత్తెనపల్లి, విశాఖపట్నం లో శిక్షణ పొందానని తెలిపారు.ఇదే తన తొలి పోస్టింగ్ అని అన్నారు. జిల్లా అధికారుల సూచనలు, 7అగ్నిమాపక కేంద్రాలలోని అధికారులు, సిబ్బంది సహకారంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు.సిబ్బంది సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తల్లిదండ్రులు, సోదరునితో కలిసి కార్యాలయంకు వచ్చిన డిఎఫ్ఓ సాయి రాజేష్ కు ఎడిఎఫ్ఓ లు వి.సుబ్బారావు, యేసుబాబు, కొమర రాముడు,పలువురు ఎడిఎఫ్ఓలు సూపరింటెండెంట్ జిఎస్ఎ.వినాయక్, కార్యాలయం సిబ్బంది తదితరులు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్, జేసీ, డీఆర్వో లను మర్యాదపూర్వకంగా కలిశారు.

# కేన్సర్ అవగాహనా ర్యాలీ



**కాకినాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవంలో భాగంగా ప్రాథమిక దశలో చేయాల్సిన పరీక్షలు, ప్రజల్లో అవగాహన కల్పించడం గురించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. కమిషనర్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల అనుసారం కాకినాడ జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు క్యాన్సర్ పై అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య సిబ్బంది,రంగరాయ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాథమిక దశలో క్యాన్సర్ ను ఏవిధంగా గుర్తించాలి,క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.క్యాన్సర్ పై అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్స్ కు, విలేజ్ హెల్త్ క్లినిక్ నందు పనిచేస్తున్న సిహెచ్ లకు, ఏఎన్ఎం,ఆశలకు పూర్తి అవగాహన కల్పించి వారిచే ఎన్సీడీ సర్వేలో ప్రాథమిక దశలో క్యాన్సర్ ను ఏవిధంగా పరీక్షించాలి.క్యాన్సర్లను గుర్తించి, పేషెంట్లకు ఏ విధమైన చికిత్స తీసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె.నరసింహ నాయక్,మాట్లాడుతూ 14 నుంచి 18 సంవత్సరాలు నిండిన ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని క్యాన్సర్ ను ముందుగా పరీక్షించుకోవాల్సిందిగా సూచించారు.పరీక్షల్లో ఏదైనా అనుమానం ఉన్నట్లయితే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి పంపాలని సూచించారు. ఎన్. సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఐ. ప్రభాకర్,డిసీహెచ్ఎస్ డాక్టర్ స్వప్న డిపిఎమ్ఓ డాక్టర్ సురేఖ, ఏపీ డెమియాలజిస్టు డా.రవి కుమార్ రంగరాయ కళాశాల పద్మ కుమారి, త్రీ టౌన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్, కార్యాలయం సిబ్బంది సిహెచ్ ఓ,ఆశలు పాల్గొనడం జరిగింది.

# గోల్డ్ మెడలిస్టుకు వితరణ



**విస్సన్నపేట,నవంబర్ 7 (వార్తాప్రభ) :** గిరిజన సామాజిక వర్గానికి చెందిన గోల్డ్ మెడలిస్ట్ ధారావత్ ప్రవీణ్ కుమార్ కు ఆల్ ఇండియా ఆటల పోటీల (జావలిన్ త్రో) లో పాల్గొనేందుకు ఆర్యవైశ్య ప్రముఖులు విజయలక్ష్మి జ్యూయలరీస్ అధినేత కుక్కడపు వెంకటరత్నం హనుమాన్ లడ్డు 5000 రూపాయలు వితరణ అందించారు. పాల్ యూనివర్సిటీ గుజరాత్ లో బీటెక్ చదువుతున్న మన ప్రాంతానికి చెందిన విద్యార్థి ఆటల పోటీలలో మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరుకుంటూ ఆర్థిక చేయూత అందించడం జరిగింది అన్నారు. మనం సంపాదించే సంపాదనలో కొంత సొమ్ము సేవే లక్ష్యంగా అపాత్ర దానం కాకుండా మన వితరణ అందిస్తే మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు మన వంతు పరోక్షంగా కృషి చేసినట్లేనని తాను భావిస్తాను అన్నారు. కరోనా కష్ట సమయంలో కూడా నిత్యవసరకులు మాస్కులు శానిటైజర్ తదితరాలు అందించామన్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్ పై తిరువూరు ఎమ్మెల్యే ఫిర్యాదు



**విస్సన్నపేట,నవంబర్ 7 (వార్తాప్రభ) :** కడప జిల్లా పులివెందుల ప్రాంతానికి చెందిన వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వర్ర రవీంద్ర రెడ్డి తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు పై అసభ్య పదజాలంతో దూషించినందుకు తిరువూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చెప్పారు.

## కడియాల చిన్నా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన దేవినేని ఉమా



**వీరులపాడు,నవంబర్ 7 (వార్తాప్రభ) :** పొన్నవరం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కడియాల నరసింహారావు (చిన్నా) కుటుంబ సభ్యులను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరామర్శించారు. చిన్నగారి తల్లి స-శీల దేవి అకాల మరణం చెందగా గురువారం నాడు పొన్నవరం వారి స్వగృహమునందు సుశీల దేవి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఇటు మానవసేవ అటు మాధవసేవ ఇదీ నాఅదృష్టం

● ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన అవకాశం ● 8వ తేదీ టిటిడి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం ● జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,ఎన్డీఏ ప్రభుత్వం వల్ల ఇటు మానవసేవ అటు మాధవసేవ చేసుకునే అదృష్టం తనకు దక్కిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షునిగా బి ఆర్ .నాయుడు, మరి కొంతమంది పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి నెహ్రూ హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికలలో జగ్గంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చారని, తెలుగుదేశం ఎన్డీఏ సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచానని, తద్వారా ప్రజాసేవ చేసుకునే అవకాశం చంద్రబాబునాయుడు కల్పించారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా జగ్గంపేట ఎమ్మెల్యేగా ఉన్న తనకు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడుగా అవకాశం కల్పించి, మాధవసేవ చేసుకునే అదృష్టం కూడా చంద్రబాబు కల్పించారని ఆయన తెలియజేశారు.ఇటు మానవసేవ అటు మాధవసేవ చేసుకునే అవకాశం దక్కిందని, ఇంతకంటే ఏం కావాలని ఆయన అన్నారు. తాను టీటీడీ పాలకమండలి సభ్యుడిగా ఎనిమిదో తేదీ ప్రమాణస్వీకారం చేస్తానని నెహ్రూ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా, అక్కడున్న అవసరాల మేరకు నాపాత్ర ఉంటుందన్నారు.బోర్డు సభ్యుడుగా తాను ఒక్కడినే ఏదో చేచేస్తాను అని అనడం సరైన చర్య కాదన్నారు.సమైక్యంగా, సమన్వయంతో వెళ్ళినప్పుడే తిరుమల ప్రక్షాళన,అభివృద్ధి జరుగుతుందని ఆయన అభిప్రాయ వ్యక్తం చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానం అంటే తనకు ఎంతో మక్కువ అని, తాను ఒక సామాన్య భక్తుడిగా తిరుమల శ్రీవారి దర్శనం భాగ్యం కలిగిన స్థాయి నుండి విఐపి ప్రోటోకాల్ తో ఆ భగవంతుని దర్శనం భాగ్యందక్కించుకున్న సందర్భం వరకు ఉందన్నారు. తిరుమలపై క్రింది స్థాయి నుంచి మంచి,చెడు తనకు తెలుసునని, తిరుమలపై ఉన్న అవగాహన మేరకు ప్రక్షాళనలో సభ్యుడిగా తన భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్,నెహ్రూ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పలు నియామకాలను చేపట్టిన అఖిల భారత యాదవ మహాసభ







**కందుకూరు,నవంబర్ 7 (వార్తాప్రభ) :** అఖిల భారత యాదవ మహసభ ఆధ్వర్యంలో కందుకూరు లోనే స్థానిక పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ సమావేశానికి హాజరైన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్. మహేశ్వరి యాదవ్ యాదవ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూర్తి యాదవ్ , బాపట్ల జిల్లా అధ్యక్షుడు టి లక్ష్మి ప్రసాద్ యాదవ్ లు నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి గా మట్టే వేణుగోపాల్ యాదవ్, లింగసముద్రం మండల అధ్యక్షులుగా మట్టే వెంకట నరసింహ యాదవ్ , ప్రధాన కార్యదర్శిగా కల్లగుంట వీరప్రసాద్ యాదవ్, మండల ట్రెజరీగా గంగాధర్ యాదవ్, కార్యదర్శిగా కిలారి సంతోష్ యాదవ్, కాటమరాజు పరిరక్షణ కమిటీ సమితి అధ్యక్షుడు దాసరి వెంగళరావు యాదవ్ లను ప్రకటించారు. మాలకొండ రాని పాలెం జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు యు మల్లిఖార్జున యాదవ్, పెద్దన్న యాదవ్ , దత్తు యాదవ్ , , జి శ్రీనివాస్ యాదవ్ , సర్పంచి ఒంటేల శ్రీనివాస్ యాదవ్, దిడ్డి మాల్యాద్రి,మందపల్లి వెంకటేశ్వర్లు,క ల్లకుంట ఓంకారం మరియు యాదవ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నాగులూరు ఆటో ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించండి: వైద్యాధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం





**ఏలూరు/నూజివీడు,నవంబర్ 7 (వార్తాప్రభ) :** నాగులూరు ఆటో ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ప్రమాద విషయాలలోకి వెళితే నూజివీడు మండలం అన్నవరం నుండి రెడ్డిగూడెం సమీపంలోని నాగులూరు లో వ్యవసాయ పనులకు 9 మంది కూలీలతో గురువారం ఆటో బయలుదేరింది. సిద్ధార్థ నగర్ గ్రామం రాగానే టైరు పంచరై ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో నాగ మల్లేశ్వరి (50) రమణమ్మ (50), రజిని (43), రాజ్యలక్ష్మి (38), శ్రీదేవి (35), వెంకటరత్నమ్మ (60) లు గాయాల పాలయ్యారు. నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. వీరిలో నాగమల్లేశ్వరి, వెంకటరత్నం లను మెరుగైన చికిత్స కోసం విజయవాడకు రిఫర్ చేశారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న వెంటనే మంత్రి కొలుసు.పార్థ సారథి స్పందించి, భాదితులకు ఆరోగ్య పరిస్థితిపై ఫోన్ ద్వారా నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. నూజివీడులో బాధితులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, తనకు తెలియజేయాలని నూజివీడులో తన క్యాంపు కార్యాలయంలోని సిబ్బందిని మంత్రి ఆదేశించారు. విజయవాడ ఆసుపత్రికి పంపించిన భాదితుల ఆరోగ్య పరిస్థితి పై విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కి ఫోన్ చేసి వాకబు చేశారు. బాధితులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని, బాధితుల ఆరోగ్య పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండాలని మంత్రి పార్ధ సారథి ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు.

## లేళ్ళగరువు లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కేపీ



**పెడన,నవంబర్ 7 (వార్తాప్రభ) :** గ్రామాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు 13 లక్షల రూపాయలతో లేళ్లగరువు గ్రామంలో చేపట్టిన పనులకు ఆయన భూమి పూజ చేశారు. గ్రామాల్లో అంతర్గత రహదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పోతన స్వామి నాయుడు రాయపరెడ్డి శ్రీనివాస్ నాగబాబు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏ ఎస్ పి కి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన నేత ముప్పా రాజా



**కంకిపాడు,నవంబర్ 7 (వార్తాప్రభ) :** మచిలీపట్నం ఎస్పీ కార్యాలయంలో గురువారం ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బొడ్డు సత్యనారాయణను పెనమలూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త ముప్పా రాజా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ అంకితభావంతో తన మన భేదభిప్రాయం చూడకుండా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కోరినట్లు తప్పు చేసిన ప్రతి ఒక్కలకు శిక్ష పడేలాగా విధులు నిర్వహించాలని కోరినట్లు పేర్కొన్నారు.

## ఘనంగా సర్ సీవీ రామన్ జయంతి వేడుకలు



**కృత్తివెన్ను,నవంబర్ 7 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు సర్ సీవి రామన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్ర పటానికి హెచ్ఎం యేసుపాదం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్సే నా మతం,జీవితాంతం దాన్నే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన ఖని అని 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించడం జరిగిందని ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం ఈయనను నైట్ హడ్ బిరుదుతో సత్కరించింది అని అన్నారు.రామన్ ఎఫెక్టు అసా మాన్య మైనదని 1930 లో క్ నోబుల్ బహుమతి ఆయనను వరించిందని అందువల్ల ఫిబ్రవరి 28 న జాతీయ సైన్సుదినోత్సవం గా జరుపుకుంటున్నామని ,ఈయనకు లభించిన పురస్కారాల్లో 1954 లో భారత రత్న ఒకటని అన్నారు.ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్ యేసు బాబు జె రాజ్య లక్ష్మి మురళీ కృష్ణ జి రాజ్య లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## అంచలంచెలుగా ఎదిగిన శొంఠి నాగరాజు

● నేడు ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ



**పెడన,నవంబర్ 7 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీలో శొంఠి నాగరాజు అంచలంచెలుగా ఎదిగారు. బీసీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న నాగరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరడమే కాదు ఆ పార్టీ నుంచి అభ్యర్థిగా పెడన నియోజకవర్గం పోటీ చేశారు. ప్రస్తుతం ఓ బి సి రాష్ట్ర చైర్మన్ గా గురువారం వలంద పాలెం లోని జి కన్వెన్షన్ హాలులో బాధ్యతలు తీసుకోనున్నారు.అలాగే పెడన నియోజకవర్గం ఇన్చార్జిగా కూడా ఆయన నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి తో పాటు ఆ పార్టీకి సంబంధించిన అతిరథ మహారథులు హాజరవుతున్నారు.ఆమేరకు ఆయన ఏర్పాట్లు కూడా విస్తృతంగా చేస్తున్నారు. నియోజకవర్గంలో ఆయన ప్రత్యర్థులు అతనికి ఎలాంటి పదవి ఇవ్వడానికి వీలు లేదంటూ ఎంత అడ్డుపడినప్పటికీ నాగరాజును ఆపలేకపోయారు. బిసి సామాజిక వర్గానికి చెందిన నాగరాజు అనతి కాలంలోనే పార్టీలో రాష్ట్రస్థాయికి ఎదగడం విశేషం.

## ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడు



**కాకినాడ రూరల్,నవంబర్ 7 (వార్తాప్రభ) :** సకల సృష్టికి ఆధారమైన సూర్యభగవానుడు ప్రత్యక్ష దైవంగా హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తారని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనం లో స్థానిక మార్వాడి సంఘం ఆధ్వర్యంలో చట్ పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నానాజీ మాట్లాడుతూ మనదేశంలో బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో చట్ పూజ ఘనంగా జరుపుకుంటారని అన్నారు. సూర్యాస్తమయాన్ని, సూర్యోదయాన్ని అత్యంత నిష్ఠగా సూర్య భగవానుడికి పూజలు చేస్తారని అన్నారు. ఈ పూజ ప్రకృతికి సన్నిహితమైందని అన్నారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని నానాజీ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మార్వాడి ప్రముఖులు పాల్గొన్నారు.

# సిడిఎంఏ ఆదేశాలు బేఖాతరు చేసిన ఆర్డిఎంఏ

**సంత టెండర్ల అవకతవలపై విచారణ**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి):** కొత్తగూడెం మున్సిపాలిటీలో వారాంతపు సంత టెండర్లలో జరిగిన అవకతవలపై గురువారం కార్యాలయంలో జరిగిన విచారణ ప్రక్రియ సరైన పద్ధతిలో జరగలేదని సిడిఎంఏ ఆదేశాలను ఆర్డిఎంఏ బేఖాతరు చేశారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.విచారణ సంధర్భంగా మున్సిపల్ కార్యాలయంలో హాజరైన యెర్రా కామేష్ మాట్లాడుతూ టెండర్ల విచారణకు స్వయంగా ఆర్డిఎంఏ వెళ్లి విచారణ చేయాలని సిడిఎంఏ నుండి లిఖిత పూర్వకంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ,ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆర్డిఎంఏ తన కార్యాలయ సిబ్బందిని విచారణకు పంపించారని తెలిపారు.విచారణ మున్సిపల్ కార్యాలయంలో సరైన పద్ధతిలో జరగలేదని,దీనిపై మళ్ళీ సిడిఎంఏకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.విచారణకు ఆర్డిఎంఏ గైర్హాజరుకు అతనిపై కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.మున్సిపల్ నిధులు, కార్యాలయానికి వచ్చే ఆదాయం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు,అవినీతిపరుల ఆటలకు అడ్డుకట్ట వేసేందుకు,ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా కాకుండా అక్రమ పద్ధతిలో జరిగిన సంత టెండర్ అంశంపై పోరాడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది సాధిక్ పాషా పాల్గొన్నారు.

# పేదల బతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యంలోనే

- తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర సమాచార రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తొర్రూరు నవంబర్ 7(వార్తా ప్రభ)** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సమాచారం రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మహబూబాబాద్ శాసనసభ సభ్యులు మురళి నాయక్,సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి వైపే నిరంతరం ఆలోచన చేస్తుందని అన్నారు. ప్రజలు ఎవరు భయానికి గురి కావద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఎవరు కూడా నిరాశ నిస్రులకు లోను కావద్దని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సుమారుగా 7 లక్షల కోట్లకు పైచిలుకు అప్పులు చేసిందని అన్నారు. అప్పులకు వడ్డీలు కడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు ఒక్కొక్కటిగా అమలు చేయడానికి రంగం సిద్ధం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించామని, రైతులకు రెండు లక్షల రుణమాఫీని అమలు చేసిందని 18 వేల కోట్ల రూపాయలు, రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని. డిసెంబర్ నెల ఆఖరికి 13 వేల కోట్ల కేటాయించి మిగతా రైతులకు కూడా రైతు రుణమాఫీ ని చేయడం జరుగుతుందని, ఏ రైతు కూడా ఆందోళన పడవలసిన పని లేదన్నారు. రాబోయే ఒకటి రెండు నెలలోపు మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజలను మోసం చేసిందని వారు ఎద్దేవా చేశారు. అలాంటి వారికి ప్రజలే మంచి గుణపాటాన్ని నేర్పించారని,ఎవరు చేసిన తప్పులకు వారే బాధ్యులవుతారని అన్నారు.రాబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్ లను ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహించడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందని అన్నారు.ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయబోతున్నామని,ఈ ఇండ్లను మొదటగా నిరుపేదలైన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం కనీసం పేదవారికి రేషన్ కార్డు ఇవ్వాలనే ఆలోచన మర్చిపోయారు అని, కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి ఆ తరువాత ప్రతి ఒక్క ఇంటికి స్మార్ట్ కార్డ్ రూపంలో ఉన్న రేషన్ కార్డు అందజేస్తామని అన్నారు. ఈ రేషన్ కార్డులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు ఉపయోగపడుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కాలేశ్వరం పేరుతో లక్ష కోట్ల అవినీతి చేసి, తెలంగాణ రాష్ట్రానికి శనీశ్వరంగా ప్రాజెక్టును మిగిల్చి మూడు సంవత్సరాలు గడవకముందే మేడిగడ్డ ప్రాంతంలో కుంగిపోయిందని ఆయన గుర్తు చేశారు. స్థానిక ఎన్నికలకు ముందే, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, గ్రామసభల ద్వారానే నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బట్టు నాయక్, డైరెక్టర్లు, అధికారులు, వివిధ గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ బంద్ కు పిలుపునిచ్చిన హిందూ సంఘాలు

**బాన్సువాడ నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి) )**పట్టణంలో పెద్ద హనుమాన్ మందిరంలో అన్ని కుల సంఘాలు సమావేశం నిర్వహించారు. హిందూ సంఘం ఆధ్వర్యంలో బంద్ కు పిలుపునిచ్చారు.

# గోదావరిఖనిలో కృత్రిమ అవయవాల కొలతల శిబిరం!!

- 150కి పైగా అర్జీల స్వీకరణ
- అర్హులందరికీ సహాయ పరికరాలు అందజేత
- జిల్లా సంక్షేమ అధికారి ( డి.డబ్ల్యు.ఓ.) వేణుగోపాల్





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీ హాలులో గురువారం జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలింకో సంస్థ సహకారంతో దివ్యాంగుల కోసం ఉచిత బ్యాటరీ ట్రై సైకిల్, దివ్యాంగుల కృత్రిమ అవయవాల కొలతల శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా సంక్షేమ అధికారి (డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ( డి.డబ్ల్యు.ఓ.) ) వేణుగోపాల్ మాట్లాడుతూ.....శిబిరానికి వచ్చిన ప్రతి దివ్యాంగుడికి అర్హత మేరకు అవసరమైన ఉపకారణాలు అందేలా వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా ఎంపిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన దివ్యాంగులు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన వారికి బ్యాటరీ ఆపరేటడ్ ట్రై సైకిళ్ళు, చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, మూడు చక్రాల సైకిల్లు, రోలేటర్స్, వినికిడి యంత్రాలు, దివ్యాంగులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తామన్నారు. శిబిరంలో సూపరింటెండెంట్ కే.రాజయ్య, రామగుండం చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ( సి.డి.పి.ఓ.) అలేఖ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైట్ కోట్ బాధ్యత, రోగుల సంరక్షణ పట్ల నిబద్ధతకు చిహ్నం!!

- వైట్ కోట్ వేడుక వైద్య ప్రపంచంలో గౌరవప్రదమైన సంప్రదాయం
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కళాశాలలో తరచూ ఆంటీ ర్యాగింగ్ ప్రోగ్రాములు
- సిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు







**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** స్థానిక సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీ ( సిమ్స్)లో వైట్ కోట్ వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... వైట్ కోట్ బాధ్యత, రోగుల సంరక్షణ పట్ల నిబద్ధతకు చిహ్నం అని అన్నారు. వైద్య వృత్తిలో ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ తమ వృత్తికి న్యాయం చేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ......ప్రతి మెడికల్ కాలేజీలో తొలి ఏడాది ఎంబీబీఎస్ విద్యార్థులు అకడమిక్ విద్య నుంచి క్లినికల్ విద్యలో ప్రవేశించే క్రమంలో వైట్ కోట్ వేడుకను నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. వైట్ కోట్ వేడుక వైద్య ప్రపంచంలో గౌరవప్రదమైన సంప్రదాయం అని అన్నారు. కళాశాల ఏర్పాటుకు సహకరించిన సింగరేణి సిఎండికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యున్నతంగా కళాశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో ఆంటీ ర్యాగింగ్ అవేర్నెస్ కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తున్నామన్నారు. వేడుకలలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, గోదావరిఖని జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్, మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, ప్రథమ సంవత్సరం విద్యార్థులు 150 మంది పాల్గొన్నారు.

# పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తుందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తేలియజేసారు, రైతులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొవాలని అధికారులకు ఆదేశాలు జారిచేసినారు, ఈ సందర్బంగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార శాఖ అధికారి(%ణజూ%) సయ్యద్ ఖుర్షిద్ మాట్లాడతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకండా జిల్లాలోని రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని తెలియజేసారు, అనంతరం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తామని, రైతులు సిబ్బందికి అధికారులకీ సహకరించాలని మిల్లర్లు కూడా రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం ను వెంటనే దిగుమతి చేసుకునే లాగ చర్యలు తీసుకోవాలని తెలిపారు ప్రభుత్వ మద్దతు దర "సి" గ్రేడ్ కు రూ. 2320/- అలాగే "%జ%" గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2300/- లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/- క్వింటాకు బోనస్ ఇస్తుందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగొలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం యొక్క తేమ శాతం 17% లో ఉండే లాగ రైతులు జాగ్రత్రలు తీసుకోవాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, డి ఎం ఓ త్రినాధ్ బాబు, ఏ డి ఏ నర్సింహరావు, , టీపీసీసీ సభ్యులు నాగ సీతరాములు, సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధ రావు, సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, రైతులు పాల్గోన్నారు.

# ఒన్ టైం సెటిల్మెంట్ చేసుకోకుంటే నల్లా కనెక్షన్ కట్...?



**కూకట్ పల్లి,నవంబర్7 (వార్తాప్రభ):**దీర్ఘకాలికంగా పేరుకుపోయిన వల్లా బిల్లులను వసూలు చేసేందుకు జల మండలి అందుబాటులోకి తెచ్చిన వన్ టైం సెటిల్ మెంట్ (ఓటీఎస్)నీ అందరూ వినియోగించుకోవాలి రాజిరెడ్డి రెవెన్యూ స్టాఫ్ రఘురామ్.బకాయిలు ఉన్న వారినే టార్గెట్ గా ప్రత్యేక డ్రైవ్ రేపట్టి, ఈ నెల 30వ తేదీలోగా ఓటీఎస్ వద్వ నియోగం చేసుకోవాలని, లేదంటే సంబంధితే నల్లా కనెక్షన్ను తొలగిస్తామన్న హెచ్చరికలు జారీ చేయాలంటూ జల మండలి ఈడీ మయాంక్ మిట్టల్ ఓటీఎస్ పై జరిగిన సమావేశంలో డివిజన్, రెవెన్యూ అధి కారులకు అంతర్గత ఆదేశాలు జారీ చేశారు. గతంలో కంటే బాగు లేదని, అమలులో నిర్లక్ష్యం వహించవద్దని, ప్రజల్లో విస్తృత అవగాహన పెంచి బకా యిలు రాబట్టాలని అధికారుల పనితీరుపై ఈడీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓటీఎస్ మీటింగులకు హాజడు. రాకపోతే మెమోలు తప్పవని, ఇచ్చిన టార్గె ట్లో పనితీరు బాగులేని అధికారికి స్థానల చలనం తప్పదని ఈడీ హెచ్చరించారు. బకాయి బదారులందరినీ టచ్ చేయాలని అవసర మైతే ఓటీఎస్ సద్వినియోగం చేసుకోకుంటే. నల్లా కనెక్షన్ తొలగిస్తామని సంబంధిత బకాయిదారుడిపై ఒత్తిడి పెంచాలని ఆవేశించడంగమనార్హం. కాగా, సాదరణ, మధ్య తరగతి ప్రజల బకాయి విష యంలో మాత్రం కఠినంగా వ్యవహరించేం దుకు సిద్ధం కావడం పట్ల విమర్శలు వినిపిస్తు న్నాయి."ఇల మండలి పరిధిలో 7,11000 మంది బకాయిదారులకు ఓటీఎస్ సద్వినియోగం కానుంది. వీరి నుంచి రూ.1702 కోట్లు ఇల మండలి ఓటీఎస్ రూపంలో ఆదాయం సమ కూరగా... రూ.1290 కోట్ల రిటేజ్ ఉంటుంది అయితే గత నెల చివరి వరకు ఓటీఎస్ ప్రభుత్వం ఆవకాశం ఇవ్వగా, అల మండలి సాంకేతిక కారణాలతో 17 రోజుల తర్వాత అందుబాటు లోకి తీసుకువచ్చింది, దసరా, దీపావళి పండుగలు ఒకే నెలలో రావడం, ఓటీఎన్ ను చివరి వారంలో అందుబాటులోకి తెచ్చి బకాయిలు చెల్లించాలని ఒత్తిళ్లు పెంచింది. ఈ నేపథ్యం లోనే తాజాగా లక్ష మంది కూడా ఇప్పటి వరకు ఓటీఎస్ను సద్వినియోగం చేసుకోకపోద దంతో వచ్చే 25 రోజుల పాటు ఓటీఎస్ లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు టార్గెట్లు బరారు చేసింది. క్షేత్రస్థాయిలో బకాయిదారుల నుంచి ముక్కు పిండి వసూలు చేసేందుకు ప్రత్యేక బృంచాలు, కనెక్షన్ గ్యాంగులను సిద్ధం చేశారు. ఉచిత తాగునీటి పథకానికి దూ రమై బకాయిలు పడిన బాధితులు ఒకవైపు, ఓటీఎస్ సద్వినియోగంలో అఫిడవిట్ అంటూ లబ్దిదారులను అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ సారి ఓటీఎస్ పథకం ప్రయోజనం పొందాలనుకునే వినియోగదారులు భవిష్య త్తులో 24 నెలల పాటు తప్పనిసరిగా బిల్లులు చెల్లిస్తామని అఫిడవిట్(హామీ) పత్రం ఇవ్వా 5ని నిబంధన విధించారు.ఆడిట్ అభ్యంతరంతో ఈ నిబంధనలు ఈ సారి తప్పనిసరి చేశారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సహాయం!!

- సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం కమిషనరేట్ పరిధిలో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. అనారోగ్య సమస్యలతో మృత్యువాత పడ్డ హోంగార్డులు బి.శ్యాం కుమార్, బి.వెంకటేశం, కే.నగేష్, ఎమ్.ఏ. ఫిరోజ్ ఖాన్ కుటుంబాలకు హోంగార్డుల సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి 15వేల రూపాయల చెక్కును అందజేసి సిపి బాధిత కుటుంబాలకు ధైర్యం ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఏఆర్ ఏసీపీ, హోంగార్డ్స్ ఆర్ఐ పాల్గొన్నారు.

# సన్న వడ్లకు 500 రూపాయల బోనస్!!

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల, ప్రజల పక్షపాతి
- కాంగ్రెస్ నాయకురాలు మనాలి రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ రామగుండం: నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు రామగుండం కాంగ్రెస్ నాయకురాలు మనాలి రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం బసంత్ నగర్, రామారావు పల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు మనాలి. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..... వడ్లను అమ్మే ఏ రైతు ఒక్క రూపాయి కూడా నష్టపోవద్దు అని అధికారులకు రామగుండం ఎమ్మెల్యే ఆదేశించినట్లు తెలిపారు. రుణమాఫీతో రైతు కన్నీళ్లు తుడిచిన సీఎం రేవంత్ రెడ్డి రైతును రాజు చేయాలని సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఈ సీజన్ నుండే అందజేయడానికి పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతు తన ధాన్యం అమ్మిన మూడు రోజుల్లో పంట డబ్బులు రైతు ఖాతాలో జమ చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు. రైతులను మోసం చేసే విధంగా తూకంలో కోత విధిస్తే ఎమ్మెల్యే కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మార్వో, అధికారులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబా సర్వే చేసిన డిఎల్పిఓ రమణ

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**



మండలంలోని వేపల గడ్డ గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ చెన్నకేశవ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రభుత్వం చేపడుతున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమాచార సేకరణను నిర్వహించిన డిఎల్పిఓ రమణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని (ఆవాసం) పేర్లను కోడ్ రూపంలో సేకరిస్తామని వార్డు నెంబర్ ఇంటి నెంబర్ వీధి పేరు కూడా హౌసింగ్ లిస్ట్ లో నమోదు చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# స్థానిక మార్కెట్ యార్డ్ పత్తి కోనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన.కలెక్టర్ రాజర్షి షా.

**అదిలాబాద్ నవంబర్ 07 (వార్తాప్రభ ప్రతినిధి) .**ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మార్కెట్ యార్డ్ వసందర్శించి పత్తి కోనుగోలు ను పరిశీలించారు.మాట్లాడుతూ సీసీఐ కేంద్రంలో ముఖ్యంగా రైతులు వారి కుటుంబంలో రక్త సంబంధీకులు ఎవరైనా వచ్చి కొనుగోలు చేయవచ్చునని, ఉదాహరణ కు లిస్టులో భార్య పేరు ఉంటే భర్త వచ్చి కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందనీ,తల్లి పేరు మీద ఉంటే కుమారుడు కూడా వచ్చి కొనుగోలు చేసుకోవచ్చుని,దీనితో పాటు కౌలు రైతులకు కౌలు రైతు పహాని ఇవ్వడం జరుగుతుందనీ, కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.ఇప్పటివరకు సిసిఐ 1253 రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందనీ అన్నారు.రైతుల పత్తి నీ ఆరబెట్టి కోనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని,జనవరి ఫిబ్రవరి వరకు కూడా కొనుగోలు కేంద్రం ఉంటుందన్నారు.సిసిఐ గాని అగ్రికల్చర్ అధికారులు మార్కెట్ అధికారులు ట్రాన్స్పోర్ట్ సంబంధించిన అధికారులు అందరూ అందుబాటులో ఉంటారని ఏమైన సందేహాలు ఉంటే కోనుగోలు కేంద్రం లో ఫ్లెక్సీ లో కంట్రోల్ నెంబర్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ వారికి ఫోన్ చేసి మీ యొక్క సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు.

# ఎడిటోరియల్

## రెండు యుద్ధాలు.. డొనాల్డ్ ట్రంప్.. ఒక నిర్ణయం..ఏ జరుగుతుంది?

రెండున్నరేళ్లుగా సాగుతోంది ఉక్రెయిన్-రష్యా యుద్ధం.. 13 నెలలుగా జరుగుతోంది గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం.. వీటిలో దేనికీ ముగింపు కనిపించడం లేదు.. పైగా యుద్ధాలు మరింత విస్తరించే ప్రమాదం కనిపిస్తోంది. ఇజ్రాయెల్- హమాస్-హిజ్బుల్లా మధ్యలోకి ఇరాన్ ప్రవేశిస్తోంది. అటు ఉత్తర కొరియా సైనికులు రష్యా తరపున ఉక్రెయిన్ లో యుద్ధానికి దిగుతున్నట్లుగా కథనాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో వచ్చిన ఫలితం ప్రపంచ గమనాన్ని మార్చేదిగానే పరిగణించాలి.రష్యా అధ్యక్షుడు పుతిన్ కు అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్నేహితుడు అనే సంగతి తెలిసిందే. 2016 అమెరికా ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుందని.. ట్రంప్ గెలుపునకు ఇది దోహదపడిందనే ఆరోపణలున్నాయి. అందుకనే పుతిన్ కు ట్రంప్ నకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అంటారు. ఇక 2020లోనూ ట్రంప్ గెలిస్తే ఎలా ఉండేదో కానీ.. ఓటమి పాలుకావడం చాలా ప్రభావమే చూపిందని చెప్పాలి. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్ పై రష్యా సైనిక చర్యను బైడెన్ నిలువరించలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. ఉక్రెయిన్ ను నాటోలో చేర్చుకోవడంపైనే రష్యా యుద్ధానికి దిగింది. కాగా, తాను అధికారంలోకి వస్తే రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి 24 గంటల్లో ముగింపు పలుకుతానని ట్రంప్ ఎన్నికల ప్రచారంలో గట్టిగా చెప్పారు. అంతేకాదు.. తాను గెలిచి వైట్ హౌస్ లోకి వెళ్లేలాగోనే గాజాలో యుద్ధానికి ముగింపు పలకాలని ఇజ్రాయెల్ కు ట్రంప్ స్పష్టం చేశారు.తాను అధ్యక్షుడిగా ఉండి ఉంటే ఉక్రెయిన్ పై రష్యా యుద్ధానికే దిగేది కాదని అంటుంటారు ట్రంప్. మరి ఇప్పుడు ఆయనే ప్రెసిడెంట్ అయ్యారు. పైగా యుద్ధాలతో సమస్యలు పరిష్కారం కావనేది ట్రంప్ మాట. గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడు బహ్రెయిన్-ఇజ్రాయెల్-యూఏఈ మధ్య సంధి కుదిర్చిన ఘనత ట్రంప్ ది. 2020లో ఈ దేశాలను ఏకతాటిపైకి తెచ్చి ఒప్పందాలు కుదిర్చారు. దీనే 'అబ్రహం సంధి (అబ్రహం అకార్డ్స్)'గా పిలుస్తారు. అందుకనే ట్రంప్ పై ఆశలు రేకెత్తుతున్నాయి.ఉక్రెయిన్ ను నాటోలో చేర్చుకోవడం అనే అంశంపైనే పుతిన్ ఆగ్రహించి యుద్ధానికి దిగారు. అంతేకాదు.. పశ్చిమ దేశాలు ఉక్రెయిన్ కు చేస్తున్న సాయంపై పుతిన్ గుర్రుగా ఉన్నారు. ఆయనతో మాట్లాడేంత చొరవ ఈ దేశాధినేతల్లో ఎవరికీ లేకపోయింది. ఇప్పుడు ట్రంప్ వచ్చారు కాబట్టి పుతిన్ ను మెల్లగా అయినా దారిలోకి తెస్తారేమో చూడాలి. కాగా, నాటోపై ట్రంప్ వైఖరి కాస్త ఆందోళన కలిగిస్తోంది. రక్షణ రంగంపై నిధులు ఖర్చుపెట్టాలని నాటో దేశాలను ట్రంప్ ఒత్తిడి చేస్తుంటారు. జీడీపీలో 2 శాతం రక్షణ బడ్జెట్లను పెంచుకోని దేశాలపైకి రష్యాను ఉసిగొల్పుతానని గతంలో స్వయంగా ట్రంప్ హెచ్చరించారు. నాటోలోని 31 దేశాల్లో 7 మాత్రమే ఇలా చేస్తున్నాయి. కాగా, నాటోలో ఉక్రెయిన్ చేర్చుకునే ప్రక్రియపై కాస్త వెనక్కుతగ్గినా పుతిన్ ను సముదాయించి యుద్ధాన్ని ఆపొచ్చు. ట్రంప్ ఆ పని చేస్తారేమో చూడాలి.

## శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో ఆకుపాటి రమణయ్య, వెంకటేష్



**పామూరు నవంబర్ 7 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ రియల్టర్ ఆకుపాటి రమణయ్య, కుమారుడు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ గురువారం కార్తీక మాసం, శరత్ ఋతువు, షష్ఠి సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆకుపాటి రమణయ్య, ఆకుపాటి వెంకటేష్ లను స్వామివారి శేషవస్త్రంతో సన్మానించి, వేద ఆశీర్వచనాలతో తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు మచిలీపట్నం వాసులు ఎంపిక



**మచిలీపట్నం నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర,జాతీయ స్థాయి యోగ పోటీల్లో బాగా రాణించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు. డి ఎస్ డి ఓ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన 7 మందిలో మచిలీపట్నం నగరం నుండి 5 మంది యోగా సాధకులు రమేష్, మధు,శ్రీనివాసు, స్వర్ణలత, సునంద ఎంపిక కాగా గురువారం ఉదయం నగరంలోని గాంధీనగర్ ఉదయపు నడక మిత్రమండలి భవనంలో జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి చేరుకోవాలని అక్కడ కూడా బాగా రాణించి యోగ పోటీలో నెగ్గాలని జిల్లా కలెక్టర్ అభిలషించారు. అలాగే యోగా గురువు గురునాథ్ బాబు యోగ సాధకులను అభినందిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయి యోగా పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచి బహుమతులు సాధించాలని యోగ సాధకులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీమణి పృథ్వి యోగ గురువులు సతీమణి మహాలక్ష్మి , యోగ గురువులు ముదిగొండ శాస్త్రి, యోగా సాధకులు విద్యుత్ శాఖ నోడల్ అధికారి భాస్కరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఎం.వెంకటేశ్వర ప్రసాద్, ఆర్ డి ప్రసాద్ తదితర యోగ సాధకులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపైనే ఆర్.టి.సి బస్సులు నిలుపుదల

- ట్రాఫిక్ పోలీసులు ఎన్ని సార్లు మందలించిన బుద్ధిని మార్చుకోని ఆర్.టి.సి డ్రైవర్స్...





**గుంటూరు నవంబర్ 7 ( వార్తాప్రభ ప్రతినిధి ):-** కుక్క తోక ఎంత లాగినను అది వంకరును వీడనట్లుగానే ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు అనేక పర్యాయములు రోడ్డుపై స్థంభిస్తున్న ట్రాఫిక్ ఎద్దడి గురించి ఆర్.టి.సి డ్రైవర్లకు పదే పదే వారి దృష్టికి తీసుకెళ్ళి ప్రజలు రావాణాపట్ల నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందికర వాతావరణాన్ని మర్యాదపూర్వకంగా విన్నవించుచున్నను చెవిటి వాని చెవ్వులో శంఖం పూరించిన చందంగా ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడిగుడ్లు సత్రం ఏరియా నుంచి మణిపురం ఫ్లైఓవర్ వరకు ఒక పద్దతి అంటూ లేకుండా రోడ్డు మొత్తం వారి సొంత ఇలాకాగా భావిస్తూ ఎక్కడ బడితే అక్కడ అడ్డదిడ్డంగా బస్సులు నిలుపుదల చేయుటం మూలంగా ట్రాఫిక్ బారులు తీరి స్తంభిస్తుండడంతో రాకపోకలను కొనసాగిస్తున్న రవాణాదారులు కోపానికి లోనయ్యె ట్రాఫిక్ పోలీసులపై విరుచుకుపడుతూ నోటికొచ్చిన విధంగా నానా శాపనార్థాలు పెడుతూ కారాలు మిరియాలు నూరుతున్నారు. సొమ్ము ఒకనిదైతే సోకు మరొకరి దన్నట్లు ట్రాఫిక్ ని గబ్బు గబ్బు చేస్తున్నది ఆర్.సి.టి డ్రైవర్లైతే...: ట్రాఫిక్ క్రమబద్ధీకరణ గురించి ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు కాడి పడేసి బృందాలు బృందాలుగా చేరి ఆయా అంగళ్ళు వద్ద తేగ ముచ్చట్లతో మునిగిపోతూ కాలవ్యాపన విధులను నిర్భయంగానే కొనసాగిస్తున్నారంటూ లేనిపోని అమితమైన అపనిందలు మోపటం ఎంత వరకు సమంజసమంటున్న ప్రజలు. ఆవు చేలో మేస్తుంటే దానికి పుట్టిన లేదూడ గట్టు మీద మేస్తుందా... అట్లాగే ఆర్.టి.సి డిపో మేనేజర్లలో విధులయందు కఠినత్వాన్ని కోల్పోయి ఎక్కాముక్కా విధులు కొనసాగించడం మూలంగా డ్రైవర్స్ నాలిక తిప్పుతూ నిబద్ధతను కోల్పోయి సులకన భావనను వ్యక్తం చేసి విధి నిర్వహణలో డ్రైవింగ్ విధుల యందు బలాదూర్ గా వ్యవహరిస్తున్నారని బజారున వినిపిస్తున్న మాట. జిల్లా కేంద్రమైన గుంటూరు యన్.టి.ఆర్ ఆర్.టి.సి బస్టాండ్ కి రోయింబవళ్ళు అనేక జిల్లాలు నుంచేకాదు ఇతరితర రాష్ట్రాల నుంచి సంఖ్యకు మితం లేకుండా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులతో పాటు ఆర్.టి.సి బస్సులు రాకపోకలను కొనసాగిస్తున్న పిరియడ్ నందు రద్దీ ఎక్కువై కూసింత ఖాళీ లేకుండా రోడ్డు కిక్కిరిసి పోతున్న సంగతి విదితమే కదా... తిండి కోసం ఎక్కడెక్కడికో వెళ్ళిన పక్షులు పొద్దుగోమాటాలికి తమ గూటికి విధిగా చేరినట్లుగా... సాయంత్రం అయితే చాలు ఎక్కడెక్కడి నుంచో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు గుంపులు గుంపులుగా ఆర్.టి.సి బస్టాండ్ ఏరియాను ముట్టడించి అదిలించే నాథుడు లేడనే ఉద్దేశంతో వారు ఇష్టానుసారంగా రోడ్డుకు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసి గంటలు తరబడి నిలుపుదల చేయటం మూలంగా ట్రాఫిక్ వలయంలో చిక్కుకున్న రవాణా దారుల పరిస్థితి వర్ణనాతీతం. ఇటు నియంతగా కొనసాగుతున్న ఆర్.టి.సి డ్రైవర్లకు, ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల డ్రైవర్స్ కు సర్ది చెప్పలేక ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులకు తలప్రాణం తోకకువస్తున్న సందర్భాలు బహుళం. కారణమేమిటంటే ఈరోజు డ్రైవింగ్ విధులలో కొనసాగిన డ్రైవర్ రేపు విధుల్లోకి వస్తాడో రాడో తెలియని పరిస్థితి. ట్రాఫిక్ పోలీసులు కూడా మామూలు మనుషులే కదా... వారు ఎందాకని సముదాయించ గలరు... ట్రాఫిక్ పోలీసులు కేటాయించిన నిబంధనలు వారి సొంతానికేమి కాదుగదా....ప్రజా మేలు కోరే విధంగా వారి కృషి కళ్ళకు కట్టినట్లు అగుపిస్తున్నాయి. డ్రైవర్లు వేళపట్టున అన్నం తింటున్నప్పుడు కాస్తంత బుద్ధి జ్ఞానం కలిగి ఉండాలని... సమాజంలో మృగాలుగా మెదలటం భావ్యమైన పనేనా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ నిమిత్తం విధి నిర్వహ ణలో ట్రాఫిక్ పోలీసులు జులం ఝులిపించి ప్రజా క్షేమకోసం గంపచాకిరి చేస్తున్న అది నిర్వీర్యం మౌతుండడంతో ప్రజలు రా కపోకలకు పడరాని పాట్లను అనుభవిస్తున్నారు. ప్రజా మేలును దృష్టిలో ఉంచుకుని ప్రజా సొమ్ముతో బ్రతుకుతున్నాం... ప్రజలను ఇబ్బందిపెట్టడం మానవీయం కాదు... ప్రజా సుఖశాంతులలే ఆర్.టి.సి ముఖ్య కర్తవ్యమన్నట్లుగా ఆర్.టి.సి అధికార యంత్రాంగం చైతన్యపూరి ఉగ్రరూపులై విధులలో నిర్లక్ష్యంగా కొనసాగుతున్న ఆర్.టి.సి డ్రైవర్లకు జ్ఞానబుద్ధిని పెంపొందింప చేసి వారు విధి నిర్వహణలో చిల్లరతత్వ లక్షణాన్ని వ్యక్తపరచకుండా తోటి మానవునిగా సహృదయాన్ని వెదజల్లి రోడ్డుపై అడ్డగోలు నిలుపుదలను కళ్ళెం వేసే దిశగా విధులను కఠినతరం చేసి అటు ప్రజలకు ఇటు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి ఇకమీదట నుంచి ఆర్.టి.సి వల్ల ఎలాంటి ఇబ్బందులు వాటిల్లవంటూ దేవుడిచ్చిన నిండు మనస్సుతో మానవత్వాన్ని సాధ్యమైన మేరకు పాల్పంచుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించి ప్రజలలో ఆర్.టీ.సి వారెంటే గౌరవప్రదంగా ఉండేటట్లు తమవంతు బాధ్యతగా మెదలాలని రవాణా దారులతో పాటు ప్రజలు మిక్కిలిగా ఆజ్ఞాపించుచున్నారు.

# తెదేపా సభ్యత్వం నమోదు కార్యక్రమంలో దూసుకుపోతున్న పేరబత్తుల రమణ

- పేదలకు అండదండగా తెలుగుదేశం జెండా
- 48వ డివిజన్లో ఇప్పటివరకు 1180 టిడిపి సభ్యత్వాల నమోదు
- నిర్విరామంగా సభ్యత్వం నమోదు లో 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ

**విజయవాడ పశ్చిమ, నవంబర్ 7: (వార్తా ప్రభ ప్రతినిధి)** పేదలకు అండదండగా తెలుగుదేశం జెండా ఉందని, తెలుగుదేశం సభ్యత్వాన్ని బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇష్టంగా తీసుకుంటున్నారని 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ చెప్పారు. గురువారం చిట్టినగర్ సెంటర్లో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ 48వ డివిజన్లో ఇప్పటివరకు 1180 టిడిపి సభ్యత్వాలను నమోదు చేయించడం జరిగిందన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్ర ఓటర్ల నమోదు కూడా నిర్వహించామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని మార్గదర్శకత్వంలో, తెలుగుదేశం నాయకులు బుద్ధ వెంకన్న, ఎంఎస్. బేగ్ నాయకత్వాన తాము భారీగా తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 48వ డివిజన్ ముఖ్యంగా కొండ ప్రాంతమని, బడుగు బలహీన, అల్పాదాయ వర్గాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతమని రమణ చెప్పారు. టిడిపి సభ్యత్వం విషయమై తాము డివిజన్లో ఆటోల ద్వారా మైక్ ప్రచారం ద్వారా నిర్వహించడంతో పాటు డివిజన్లోని పలు ప్రాంతాల్లో తాము సభ్యత్వ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం



జరిగిందన్నారు . ఇంటింటి ప్రచారం చేయడంతో పెద్ద ఎత్తున ప్రజలు త్వరలో వచ్చి టిడిపి సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని ఆయన వివరించారు. 48వ డివిజన్లోని చిట్టి నగర్ సెంటర్, ఈద్గా మహల్ వెనుక ప్రాంతం, సొరంగం వద్ద, తమ్మిన కనకమ్మ వీధి, ఆంజనేయ వాగు సెంటర్, బ్రహ్మంగారి మఠం ట్యాంకు వద్ద ,రాయప్పరాజు వీధి, తదితర ప్రాంతాల్లో టెంట్లు వేసి తెలుగుదేశం సభ్యత్వాన్ని నమోదు చేయడం జరిగిందన్నారు. కాగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము, పిల్లా వెంకన్న, భోగవల్లి నాగబాబు, ముచ్చుపల్లి శ్రీను, ఎస్ కె నాగూర్, ఎస్కే ఖాజా ,రాయన రాజా , పేరాబత్తుల వీరకుమార్, బర్ల రామారావు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# దీపం-2 పథకంతో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు.

### సందేహాలకు టోల్ ఫ్రీ నంబరు 1967కు కాల్ చేయండి
### జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** దీపం-2 పథకంతో ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగదారులు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందవచ్చని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ వినియోగదారులను కోరారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ దీపం-2 పథకం వినియోగంపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా గ్యాస్ కనెక్షన్ కలిగి రేషన్, ఆధారు కార్డులు ఉన్న ప్రతి వినియోగదారుడు దీపం 2 ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందుటకు అర్హులని పేర్కొన్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కు బ్యాంకు ఖాతా, రేషన్, ఆధార్ కార్డు తప్పనిసరిగా అనుసంధానం అయి ఉండాలన్నారు. గ్యాస్ కనెక్షన్ తో బ్యాంక్ ఖాతా వివరాలు అనుసంధానం కాకపోయి ఉంటే గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది వినియోగదారుడి గృహం వద్దే ఈ కేవైసీ చేసుకుంటారని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందుటకు వినియోగదారుడు మొదట ఖాళీ గ్యాస్ సిలిండర్ ను బుక్ చేసుకుని నగదు చెల్లించాల్సి ఉంటుందని, సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ నగదు మొత్తం నేరుగా లబ్ధిదారుడి ఖాతాకు జమ అవుతుందన్నారు. ఈ పథకం ఇప్పటికే నవంబరు ఒకటవ తేదీ నుంచి ప్రారంభమై మొదటి సిలిండర్ పొందుటకు బుకింగ్ లు మొదలయ్యాయని, ఇది మార్చి 2025 వరకు కొనసాగుతుందన్నారు. అప్పటిలోగా వినియోగదారులు మొదటి గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవచ్చని, ఈ విషయంలో వినియోగదారులు ఆందోళన చెందనవసరంలేదన్నారు. రెండవ సిలిండర్ ను ఏప్రిల్ నుంచి జూలై మాసం మధ్య, అదేవిధంగా మూడవ సిలిండర్ ఆగస్టు నుంచి డిసెంబర్ మాసం మధ్య బుక్ చేసుకుని ఉచిత గ్యాస్ సిలిండర్ ను పొందవచ్చన్నారు.జిల్లాలో ఈ పథకం కింద ఇప్పటి వరకు 1.3 లక్షల గ్యాస్ సిలిండర్లు బుకింగ్ అయ్యాయని, అందులో 70 వేల సిలిండర్ల వరకు డెలివరీ అయినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ పథకం పొందుటలో వినియోగదారులకు ఎలాంటి సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1967కు కాల్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారిణి వి పార్వతీ పాల్గొన్నారు.

# ఫీజ్ కట్టలేదని టీసీ ఇచ్చి విద్యార్థినిని ఇంటికి పంపించిన కాలేజ్ యాజమాన్యం

### మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు చొరవతో విద్యార్థిని తిరిగి కళాశాల్లో సీటు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమ్మఒడి పడకపోవడం వల్లనే సరైన సమయంలో ఫీజ్ కట్టలేకపోయమన్న విద్యార్థిని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు.బాధితులను పరామర్శించి కాలేజ్ యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థినిని తిరిగి కాలేజ్ లో జాయిన్ చేయించుకోవలసిందిగా మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు కళాశాల యాజమాన్యం ని కోరారు. స్థానిక విద్యాదరాపురం లో అంజలి తన ముగ్గురు పిల్లలతో కలిసి టిఫిన్ బండి పెట్టుకొని తన ముగ్గురు పిల్లలను పోషిస్తూ చదువు చెప్పిస్తున్నారు తన కుమార్తె తేజస్విని ఇంటర్మీడియట్ చదివించడానికి నారాయణ కాలేజ్ లో జాయిన్ చేయించారు. టర్మ్ ఫీజ్ కట్టలేదని విద్యార్థిని తేజస్వికి కాలేజ్ యాజమాన్యం టిసి ఇచ్చి ఇంటికి పంపించేశారు, ఈ విషయం తెలిసిన మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం భాదితులను వారి నివాసం నందు కలిసి పరామర్శించి కాలేజ్ యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థిని తేజస్వి ని కాలేజ్ లో తిరిగి జాయిన్ చేయించుకోవలసిందిగా కోరారు కాలేజ్ యాజమాన్యం సానుకులంగా స్పందించి విద్యార్థిని తేజస్వి ని తిరిగి కాలేజ్ లో జాయిన్ చేపించుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి , సాయి, కరీం , తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 10 న జరిగే భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవాలను జయప్రదం చెయ్యండి

- ఉత్సవ కమిటీ నాయకులు వణుకూరి సురేష్, అవనిగడ్డ ఆంజనేయులు పిలుపు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయి బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ నాయకులు వణుకూరు సురేష్ , అవనిగడ్డ ఆంజనేయులు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి బి రామారావు అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి , కొల్లు రవీంద్ర , శ్రీమతి ఎస్ . సవిత లతోపాటుగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వారు తెలిపారు . అంతేకాకుండా పూర్వపు కృష్ణాజిల్లా శాసన సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వారు వివరించారు . భారతీయ వైద్యానికి మూలపురుషుడైన భగవన్ ధన్వంతరి జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని , ఇదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించాలని తాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు .

## ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ నవంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలకి ఎటువంటి సౌకర్యం కలగకుండా చూసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా మాచవరం పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండపై నుంచి వచ్చే వ్యర్థాలన్ని కింద పేరుకుపోవడం గమనించి, వెంటనే డిసిల్టింగ్ పనులను మొదలుపెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని రోడ్డు పై ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మూత సరిగ్గా లేకపోవడం గమనించి సత్వరమే మూతను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రజలు ఎటువంటి అసౌకర్యాలు చూసుకోవాలని నిత్యం పరిస్థితిని నిర్వహణ సక్రమంగా జరిపిస్తూ భూగర్భ డ్రైనేజీ పొంగకుండా చూసుకోవాలని, అధికారులను ఆదేశించారుఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరినింటింగ్ ఇంజనీర్ ఇంజనీర్ పి. సత్యనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామ కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల క్షేమమే ధ్యేయంగా, నగరాభివృద్ది లక్ష్యమగా చర్యలు

### ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ నగరపాలక సంస్థ లో సమీక్ష సమావేశం







**విజయవాడ పశ్చిమ నవంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల క్షేమమే ధ్యేయంగా, నగరాభివృద్ధి లక్ష్యమని పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని ) నగరాభివృద్ధి కొరకు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మరియు శాఖాధిపతులతో సమావేశం నిర్వహించారు. విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విజయవాడలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, నగర పరిధిలో గల డ్రైనేజ్ సిస్టం, త్రాగునీటి సరఫరా, స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధికి కావాల్సిన తదితర అంశాలు ఎంపీ కి వివరించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని ) మాట్లాడుతూ విజయవాడ ఎలాంటి వరద ముంపుకి గురికాకుండా అధికారుల పటిష్ట చర్యలు తీసుకోవాలని, విజయవాడ తూర్పు, పశ్చిమ నియోజకవర్గం కొండ ప్రాంత ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకొని ప్రతిరోజు 24 గంటలు త్రాగునీటి సరఫరా అందుబాటులోకి వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని, విజయవాడలో ఉన్న స్టేడియాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ప్రణాళికను సిద్ధం చేయమని, కార్పొరేషన్ కి ఆదాయ మార్గాలు పెంచేందుకు కృషి చేయాలని, వీఎంసి ఆర్థిక పుష్టికి విజయవాడ నగర అభివృద్ధికి తమ సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జీ ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, జోనల్ కమిషనర్లు రమ్య కీర్తన, ప్రభుదాస్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు సత్యనారాయణ, సత్యకుమారి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, సామ్రాజ్యం, సాప్ సభ్యులు, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళలో దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై

# ప్రజలకు పోలీసుల అవగాహన సదస్సు.

**విజయవాడ పశ్చిమ నవంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాజంలో వివిధ రకాల నేరాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం , ప్రయాణ సమయంలో ఏమరపాటుగా ఉండటం వలన జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాల మేరకు క్రైమ్ డీసీపీ కే.తిరుమలేశ్వర రెడ్డి, క్రైమ్ ఏడీసీపీ ఎం. రాజా రావు పర్యవేక్షణలో వెస్ట్ - ఏ.సి.పి. ఏ.దుర్గ రావు అద్వర్యం లో, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ ఎమ్ రాంకుమార్ , భవానీపురం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కే. ఉమామహేశ్వరరావు , వారి సిబ్బందితో కలిసి నగరంలోని ముఖ్య ప్రదేశాలలో, అపార్ట్మెంట్ల లోని ప్రజలకు దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి భవానీపురం పోలీస్ స్టేషన్ పరిదిలోని హెచ్ బి కాలనీ, స్వాతి రోడ్ లో గల సిద్ధి అపార్ట్మెంట్ లో నివసిస్తున్న ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి, దొంగతనాలు ఏవిధంగా జరుగుతాయి, నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, పోలీస్ కమీషనర్ ప్రవేశపెట్టిన "ఈ-పహారా" గురించి, డైయల్ 100, 112, 1930, ఎల్ హెచ్ ఎమ్ ఎస్ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి



సి.సి.ఎస్. అదికార్లు వారి సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైమ్ ఏడీసీపీ ఎం. రాజా రావు సమావేశంలోని ప్రజలతో మాట్లాడుతూ, ఊరు వెళ్ళే సమయంలో తప్పనిసరిగా లోకల్ పోలీస్ వారికి సమాచారం అందించాలని, ఎల్ హెచ్ ఎమ్ఎస్ యాప్ ను ఉపయోగించుకోవాలని, దీని వలన ఎవరైనా దొంగ ఇంటిలోనికి వస్తే వెంటనే అలారం మోగడం తోపాటు సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరి దొంగలను పట్టుకోవచ్చు మరియు దొంగతనం జరగకుండా చూడవచ్చని, మీ దగ్గర ఉన్న విలువైన వస్తువులను లాకర్స్ లలో పెట్టుకోవాలని, పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా "ఈ పహారా" యాప్ ద్వారా బీటు పోలీస్ వారికీ త్వరితగతిన సూచనలు అందించడానికి ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది. అదేవిధంగా అపార్ట్మెంట్ల పరిసరాలను పరిశీలించి చుట్టూ లైటింగ్ పెంచుకోవాలని, సెక్యూరిటి పరంగా సి.సి.కెమెరాలను, వాచ్ మెన్ లను ఏర్పాటు చేసుకోవాలని, వాచ్ మెన్లు అపార్ట్మెంట్ వద్దకు రాత్రి సమయంలోనే కాకుండా పగటి సమయంలో ఎవరు వచ్చిన వారిని ఎవరు ఎందుకు వచ్చారు అని ప్రశ్నించే విధంగా తగు సూచనలు ఇవ్వాలన్నారు. ఈ విధంగా అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.

## విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన



**చేజర్ల నవంబరు 07 (వార్తాప్రభ)** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మండలంలోని బోడిపాడు గ్రామంలో ఉన్న లుంబిని ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆత్మకూరు ఆర్టీఓ రాములు అవగాహన కల్పించారు. విద్యార్థులకు రహదారుల పట్ల అవగాహన కల్పిస్తూ సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదని సూచనలు ఇచ్చారు. పరిమితికి మించి ఎక్కువమంది ప్రయాణం చేయకూడదని గుర్తు చేశారు. 60 సంవత్సరాలు వయసు దాటిన వారు వాహనాలు నడిపిన పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించిన మోటారు వాహన చట్టం సెక్షన్ 192(ఎ) ప్రకారం జరిమానా మరియు జైలు శిక్ష విధించబడుతుందని ఇవన్నీ నేటితరం యువత భవిష్యత్తులో తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లుంబిని పాఠశాల విద్యార్థులతో పాటు కరస్పాండెంట్ బి.రమేష్ పాల్గొన్నారు.

## డీఏవీ స్కూల్ విద్యార్థి కి రాజ్య పురస్కారం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 7 (వార్తా ప్రభ ప్రతినిధి):-** స్థానిక డీఏవీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న స్కౌట్ విద్యార్థి గుడి షారోన్ సంజయ్ కు రాజ్య పురస్కారం లభించింది. ఈ పురస్కారానికి ఎన్టీఆర్ జిల్లా నుంచి స్థానిక డీఏవీ పాఠశాల విద్యార్థి సంజయ్ ఎంపికయ్యాడు. విజయవాడలోని రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ షేక్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా గురువారం రాజ్య పురస్కారాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా స్కౌట్ విద్యార్థి షారోన్ సంజయ్, స్కౌట్ మాస్టర్ డి.యోగేశ్వర రావును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.మన్మోహన్ అభినందించారు.

## బెంగళూరులో బ్రిటన్ మాజీ ప్రధాని సందడి

బెంగళూరు : బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ బెంగళూరులో మెరిశారు. తన భార్య అక్షతా మూర్తితో కలిసి ఓ కాఫీ షాప్‌లో సందడి చేశారు. స్థానికులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఆకట్టుకున్నారు. రిషి సునాక్, ఆయన భార్య అక్షతా మూర్తి ఇటీవలే బెంగళూరులోని థర్డ్ వేవ్ కాఫీ షాప్‌లో కాఫీ డేట్‌ను ఆస్వాదించారు. ఇద్దరూ టేబుల్ వద్ద కాఫీని ఎంజాయ్ చేస్తూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. ఆ సమయంలో కాఫీ షాప్‌కు వెళ్లిన స్థానికులు రిషి సునాక్ జంటను చూసి థ్రిల్ అయ్యారు. వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, రిషి సునాక్ 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధాన మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో రిషి సునాక్ పార్టీ ఓటమి చవి చూసింది. ఇన్ఫోసిస్ సంస్థ వ్యవస్థా పకుడు నారాయణ మూర్తి, సుధామూర్తి కుటుంబం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో విజయ వంతంగా ఓ సాఫ్ట్‌వేర్ సంస్థను నడుపుతున్నప్పటికీ సాదాసీదా జీవితాన్ని గడుపుతుంటారు. వీరి కుమార్తే అక్షతా మూర్తి. అక్షత.. రిషి సునాక్‌కు ప్రేమ వివాహం చేసుకుంది. రిషి యూకే ప్రధానిగా ఉన్న సమయంలో అక్షతా మూర్తి బెంగళూరు వీధుల్లో తన తండ్రితో కలిసి షాపింగ్ చేసిన విషయం తెలిసిందే. తండ్రి నారాయణమూర్తి, తల్లి సుధామూర్తి, ఇద్దరు కుమార్తెలు అనౌష్క, కృష్ణతో కలిసి నగరంలోని రాఘవేంద్ర మఠాన్ని సందర్శించారు.

## ఎన్టీఆర్ జిల్లాలోని ఏడునియోజకవర్గాల్లోని సోషల్ మీడియా

# కార్యకర్తల పై అక్రమంగా కేసులు పెట్టారు

● వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టినా తెదేపా ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది ● కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే నోటీసులిచ్చి.. అరెస్టులు చేస్తున్నారు ● ప్రశ్నించే గొంతుక ఉండకూడదని అక్రమంగా కేసులు పెడుతున్నారు ● తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు తప్పుడు కేసులను ప్రోత్సహించొద్దని పోలీసులను కోరుతున్నాం ● కేసుల పేరుతో పూటకో స్టేషన్ మార్చి చిత్రహింసలకు గురిచేస్తున్నారు● ప్రశ్నించే గొంతుకను అణచివేస్తే తిరగబడే రోజు కచ్చితంగా వస్తుంది ● ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు,దేవినేని అవినాష్ ● మాజీ మంత్రి,పశ్చిమ వైసీపీ ఇంచార్జి, వెల్లంపల్లి శ్రీనివాసరావు లు ధ్వజం





**విజయవాడ పశ్చిమ నవంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వాన్ని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పోలీసుల తీరు సరిగాలేదని మాజీ మంత్రి పశ్చిమ వైసీపీ ఇంచార్జి వెలంపల్లి శ్రీనివాసరావు ,దేవినేని అవినాష్ లు ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం పాలనపై ధ్వజమెత్తారు. నందిగామ నియోజకవర్గం పెండ్యాలలో 150 మందికి నోటీసులిచ్చారు. అక్రమ కేసులు బనాయించి కూటమి ప్రభుత్వం దిగజారి వ్యవహరిస్తోంది సోషల్ మీడియా కార్యకర్తలకు మేం అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా మేం తోడుగా ఉంటాంసోషల్ మీడియా కార్యకర్తలు,వైసీపీ నాయకుల పై జరుగుతున్న దాడుల పై డిసిపికి వినతిపత్రం ఇచ్చాం తక్షణమే అక్రమ కేసులు...దాడులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.

**సెంట్రల్ నియోజకవర్గ ఇంఛార్జి,మాజీ ఎమ్మెల్యే ,మల్లాది విష్ణు** ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం పై టీడీపీ అనేక అబద్ధపు ప్రచారాలు చేసిందని ఇప్పుడు ప్రతిపక్షం గొంతు నొక్కాలని చూస్తోందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. ఎక్కడెక్కడి నుంచో తీసుకొచ్చి.. విజయవాడలో కేసులు పెడుతున్నారు. 90 మంది మహిళలకు జరిగిన అన్యాయం పై ప్రశ్నిస్తే తప్పా? ఇచ్చిన హామీలు నెరవేర్చమని కోరడం తప్పా ?కూటమి ప్రభుత్వం తీరు మారకపోతే ఛలో అసెంబ్లీ చేపడతామని మల్లాది హెచ్చరించారు. హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టేస్తేరా అంటూ తెదేపా ప్రభుత్వంపై మల్లాది విరుచుకు పడ్డారు.

**వైసీపీ రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి** కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని తిరువూరులో ఇద్దరు స్టూడెంట్ల పై అక్రమంగా కేసులు పెట్టారనిదివ్యాంగులైన వారిని కూడా వదలడం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. సోషల్ మీడియా సైనికులను కేసులతో భయపెట్టలేరనిసోషల్ మీడియా కార్యకర్తలకు వైసీపీ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందనికూటమి ప్రభుత్వం తప్పిదాలను ఎండగడతా మన్నారు.

## పోలీసు స్టేషన్ కి వచ్చిన బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించండి

**అసాంఘిక శక్తులు ఆగడాలని అణిచివేయండి**

**నున్న పోలీసు స్టేషన్ సిబ్బందికి ఆదేశించిన నగర సి పి**

**నున్న పోలీస్ స్టేషను ఆకస్మిక తనిఖీ చేసిన నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు గురువారం నార్త్ డివిజన్ పరిదిలోని నున్న పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్లోని రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెడు నడత కలిగిన వ్యక్తుల వివరాల గురించి, ఈ పహారా బీట్ల గురించి, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చెడు నడత కలిగిన వ్యక్తులపై తీసుకోవాల్సిన చర్యల గురించి ఇన్స్పెక్టర్ కి పలు సూచనలు ఇచ్చారు. ఎవరైనా తప్పు చేస్తే సహించేది లేదని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం, సోషల్ మీడియా ద్వారా ఇతరులను వేధించడం, పరువు ప్రతిష్టలకు భంగం కలిగేవిధంగా చేయకూడదని, అలా చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సిబ్బందితో మాట్లాడుతూ ..... స్టేషన్ కు వచ్చిన బాధితులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరితగతిన చట్టపరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్ద నుండి వచ్చే పిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు. పెండింగ్ కేసులను తగ్గించాలి అని, బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై దృష్టి సారించాలని, సైబర్ నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదేవిధంగా అక్రమ రవాణా మరియు అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి నిఘా పెంచి వాటి పై పూర్తిస్థాయి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. నిర్మానుష ప్రదేశాలు మరియు పరిసర ప్రాంతాలలో తిరుగు అనుమానస్పద వ్యక్తులపై, గంజాయి విక్రయ మరియు సేవించు వ్యక్తులపైన అదేవిధంగా చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చెయ్యాలని, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ తో పాటు నున్న ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులు మహిళల గదుల్లోకి వెళ్లడం తప్పు- ప్రియాంక గాంధీ

**వయనాడ్‌:** కేరళలో పోలీసుల తీరుపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. సోదాల పేరుతో పార్టీ మహిళా నేతలు ఉన్న గదుల్లోకి ప్రవేశించడం తప్పంటూ మండిపడ్డారు. మీడియా సమావేశంలో పాల్గొన్న ఆమె పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించారు. వయనాడ్, పాలక్కాడ్‌లో మరికొన్ని రోజుల్లో ఉప ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ మహిళా నేతలు పాలక్కాడ్‌లోని ఓ హొటల్‌లో ఉన్నారు. ఒక కాంగ్రెస్ కార్యకర్త బ్యాగ్‌తో లోపలికి ప్రవేశించారు. ఇదంతా సీసీటీవీలో రికార్డు కావడంతో అనుమానాలకు దారి తీసింది. ఎన్నికల వేళ నల్లధనాన్ని తీసుకువెళుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది. సోదాలు నిర్వహిం చేందుకు పోలీసులు హొటల్‌కి వెళ్లారు. దీనిపై తాజాగా స్పందించిన ప్రియాంక గాంధీ.. పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. "సోదాల పేరుతో అర్ధరాత్రి వేళ మహిళలు ఉన్న గదుల్లోకి వెళ్లడం చాలా పెద్ద తప్పు. పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వం దుర్వినియోగం



చేస్తోంది" అని ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసింది. మరోవైపు.. దీనిపై భాజపా స్పందిస్తూ.. హొటల్ నుంచి నల్లధనాన్ని తరలించేందుకు కాంగ్రెస్‌కు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని తీవ్ర ఆరోపణలు చేసింది.

## మాదిగలపై కక్ష సాధింపు సరికాదు



**కలువాయి నవంబరు 07 (వార్తాప్రభ)** మండల తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో ఎస్ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య మాదిగ మాట్లాడుతూ కలువాయి మండలం మాదన్న గారి పల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలు గా నిప్పట్లపల్లి నరసింహులు అంజయ్య, పెంచల నరసయ్య అనే ముగ్గురు వ్యక్తులు సర్వే నెంబర్ 223 224 227 231 నాలుగు ఎకరాలు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇప్పుడు రెవెన్యూ అధికారులు వేసిన నిమ్మ చెట్లను పెరికివేసి చల్లిన పైరును దున్నేసి బోర్డు పెట్టాలనుకోవడం సరికాదని అదే గ్రామంలో 100 ఎకరాల పైగా ప్రభుత్వ భూమి ని అగ్రకులస్తులు ఒక్క కుటుంబ 10 ఎకరాలు ఆక్రమించుకున్న సాగు చేసుకున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు ముగ్గురు కలిసి నాలుగు ఎకరాలు సాగు చేసుకుంటుంటే అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. వారిక అన్యాయం జరిగితే మండలంలో మాదిగ జాతిని మొత్తం ఏకం చేసి భవిష్యత్ ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామనిస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలువాయి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దండు భార్గవ్ నిప్పట్ల పల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బద్దెవోలు లో పొలంబడి కార్యక్రమం

**మేలైన వ్యవసాయ సాగు పద్ధతులపై రైతులకు శిక్షణ**



**కలువాయి నవంబరు 07 (వార్తాప్రభ)** మండలం లోని బద్దెవోలు గ్రామం నందు గురువారం పొలంబడి జిఏపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రైతులకు ప్రస్తుతం విత్తన శుద్ధి రెండు గ్రాముల కర్బండిజమ్ 1 కేజీ వరి విత్తనానికి పట్టించాలని తెలిపారు. సేంద్రీయ పద్దతిలో వరిసాగు చేయడం గురించి వివరించారు. అదేవిధంగా ప్రాదమిక సహకార కేంద్రం లేని గ్రామాలలో రైతు సేవా కేంద్రాలు పరిదిధిలో యూరియా కావలిసిన రైతులు ముందుగా డబ్బులు చెల్లించినట్టైతే యూరియా వస్తుందని ముందస్తుగా యూరియా కొరత లేకుండా వ్యవసాయ సిబ్బంది తగు చర్యలు తీసుకుసుకుం టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలువాయి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వి ప్రతాప్ ఏ ఇ ఓ డి రామకృష్ణ గ్రామం లోని రైతులు ఈ కర్యక్రమంలో పాల్గొన్నారు.

## కూకట్ పల్లి లో 'ఫ్రీడం పార్క్' ప్రారంభం...




**కూకట్ పల్లి నవంబర్ 07(వార్తాప్రభ):** పార్కులు పచ్చదనానికి ప్రతీకలుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెమిని ఎడిబుల్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ సీనియర్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి బాలాజీ నగర్ లో జిఈఎఫ్ ఇండియా కార్పొరేట్ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా ఫ్రీడం పార్క్ ని 2.76 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు వారాంతంలో కాకుండా ప్రతిరోజు ఆహ్లాదం కోసం పార్కులకు వచ్చేందుకు వారికి కావలసిన సదుపాయాలని కల్పించడం జరిగిందన్నారు. చిన్నారుల కోసం ప్రత్యేకంగా రంగురంగుల స్వింగ్ లతో కూడిన ఆట పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. పార్కు లో గ్రీనరీ తో పాటు ఆట పరికరాలను ప్రతిరోజు శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పచ్చదనాన్ని పెంపొందించి పార్కులను సుందరీకరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కాంక్రీట్ జంగల్ గా మారిన నగరంలో కాస్తంత ఉపశమనం పొందేందుకు పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. జిహెచ్ఎంసి భాగస్వామ్యంతో పార్కును మరింత సుందరీకరించి ఇక్కడి ప్రాంత ప్రజల కోసం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

## ఎంపి కేశినేని శివనాథ్ తో ఇన్చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ భేటీ

**విజయవాడ పశ్చిమ నవంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ గురునానక్ కాలనీలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాద పూర్వకంగా గురువారం ఆయన నివాసంలో బేటీ అయ్యారు. మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ కు ఎంపి కేశినేని శివనాథ్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తో కలిసి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ను శాలువా సత్కరించి శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించారు. ఆ తర్వాత ఎన్టీఆర్ జిల్లా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులతో పాటు పలు అంశాలు చర్చించుకున్నారు.



## చర్చి గాగిల్లాపూర్ సర్వేనెంబర్ 214, గండి మైసమ్మ సర్వే నంబర్ 120 లో....

# మరలా అక్రమ నిర్మాణాల జోరు

● ఒకే పట్టాను చూపించి పలుచోట్ల అక్రమ నిర్మాణాలు ● ప్రభుత్వ స్థలంలో బేస్మెంట్ నిర్మించి విక్రయించడానికి సిద్ధం ● చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు ● అధికారులు మొద్దు నిద్ర వదిలి ప్రభుత్వ స్థలాలను కాపాడాలంటూ స్థానికులు


అక్రమంగా నిర్మించిన చర్చ్ ను సగం కూల్చి సగం అలాగే వదిలేసి


సర్వే నంబర్ 214లో ఖాళీ స్థలంలో ప్రహరీ నిర్మాణం


ఇల్లు నిర్మించి ఏకంగా సున్నం కూడా వేసి


సర్వే నంబర్ 120 లో కూల్చిన చోటే మరల నిర్మాణం


ఖాళీ స్థలంలో బేస్మెంట్ నిర్మాణం


ఖాళీ స్థలంలో బేస్మెంట్ నిర్మించి విక్రయానికి సిద్ధం


ఖాళీ స్థలంలో బేస్మెంట్ నిర్మాణం

**దుండిగల్ నవంబర్ 7 (వార్తాప్రభ)** : మేడ్చల్ జిల్లా దుండిగల్ మండల్ సర్వేనెంబర్ 214 చర్చి గాగిల్లాపూర్ లో యదేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణాలు మరలా జోరందుకున్నాయి. విషయానికొస్తే దుండిగల్ మండల్ పరిధిలోని చర్చి గాగిల్లాపూర్ సర్వేనెంబర్ 214 లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ కబ్జారాయుళ్లు అక్రమ నిర్మాణాలకు తెగబడుతున్నారు. ఒక ఇంటి నిర్మాణానికి సంబంధించిన పట్టా చూపించి అదే పట్టాతో ఎక్కడ ప్రభుత్వ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ నిర్మాణాలు చేపడుతున్నారు కబ్జారాయుళ్లు. ఒకవైపు పట్టా అని మరోవైపు రిజిస్ట్రేషన్ అని ఎవరికి తోచిన విధంగా వాళ్ళు నకిలీ పత్రాలు సృష్టించుకుని కబ్జాలకు పాల్పడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఒకరేమో ఏకంగా కమర్షియల్ షెటర్ను నిర్మించి అందులో బేకరీను ఏర్పాటు చేసుకుని వ్యాపారం కొనసాగిస్తున్నారు మరొకరు ప్రభుత్వ ఖాళీ స్థలంలో బేస్మెంట్ నిర్మించి దానిని విక్రయిస్తున్నారని సమాచారం, అధికారులకు ఇదంతా తెలిసే జరుగుతుందా అంటే అవుననే చెప్పాలంటున్నారు స్థానిక ప్రజలు స్థానికంగా ఎన్ని ఫిర్యాదులు అందిన అధికారులు పట్టించుకోవడం లేదు అంటున్నారు అక్కడున్న స్థానికులు, ప్రభుత్వ సూచిక బోర్డును సైతం పీకి పారేసిన తమకేమీ పట్టనట్టుగా ఉంటున్నారు అధికారులు, ఎంతో విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతున్న అధికారులు మాత్రం చేతులెత్తేస్తున్నారు. గత ఎమ్మార్వో పద్మజ, ఆర్ఐ శ్రీలక్ష్మి హయాంలో ఎలాంటి కబ్జాలు జరగలేదని, అలాంటిది నేడు ఎన్ని కబ్జాలు జరుగుతున్నా ఎమ్మార్వో స్థాయి అధికారి మౌనంగా ఉండడం దేనికి సంకేతం అని ప్రశ్నిస్తున్నారు. అలాగే సర్వేనెంబర్ 120 గండి మైసమ్మ లో కూడా ఇదే తంతు కొనసాగుతోంది ఎన్నడూ లేని విధంగా ఇక్కడ కూడా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉన్నారు. ఇక్కడ అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను పదే పదే కూల్చుతున్న కబ్జారాయులు మాత్రం ఎలాంటి భయము లేకుండా మరల ఇంటి నిర్మాణాలను చేపడుతున్నారు. అలాగే చర్చి పేరుతో అక్రమంగా నిర్మించిన ఓ నిర్మాణాన్ని అధికారులు సగం కూల్చి సగం అలాగే వదిలేశారు. ఇకనైనా అధికారులు మొద్దు నిద్ర వదిలి ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రమ్య గ్రౌండ్ ను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి

-కాంగ్రెస్ నాయకులు గాదె శివ చౌదరి..



**కూకట్ పల్లి,నవంబర్7(వార్తాప్రభ):** కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బంది పడతున్నారానీ ఫిర్యాదు రావడంతో కాంగ్రెస్ యువజన నాయకులు శివ చౌదరి,బచ్చు మల్లి మూసాపేట్ సర్కిల్ పారిశుధ్య విభాగం అధికారులతో కలిసి రమ్య గ్రౌండ్ ను పరిశీలించి గ్రౌండ్ లో పేరుకు పోయినా చెత్త, చెట్టు కొమ్మలను తొలగింపు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ రమ్య గ్రౌండ్ పర్యవేక్షణ, నిర్వహణ బాధ్యత జిహెచ్ఎంసి స్పోర్ట్స్ విభాగం చేపట్టాల్సి ఉండగా స్పోర్ట్స్ విభాగం అధికారులు అలసత్వం వహిస్తుండటంతో గ్రౌండ్ లో చెత్త చెదారం పేరుకు పోయింది, గ్రౌండ్ చుట్టూ పరిసరాలు అధ్వాన్నంగా తయారయ్యాయి అని అన్నారు. స్పోర్ట్స్ విభాగం అధికారి ఆనంద్ తో మాట్లాడి గ్రౌండ్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని కోరినట్టు తెలిపారు. గ్రౌండ్ లో చెత్తను పారిశుధ్య విభాగం అధికారి డాక్టర్ కార్తీక్, ఎస్ఆర్పి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చు మల్లి పాల్గొన్నారు. కెపిహెచ్బి థర్డ్ ఫేస్ రమ్య గ్రౌండ్ వద్ద ప్రజల సౌకర్యార్థం ఒక పబ్లిక్ టాయిలెట్ ను ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి పారిశుధ్య విభాగం అధికారి డాక్టర్ కార్తీక్ కి వివరించడం జరిగింది, వెంటనే అధికారులు స్పందించి అక్కడ ఒక నూతన టాయిలెట్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది. యువ నాయకులు చేస్తున్న కృషికి గాను కాలనీవాసులు,మార్నింగ్ వాకర్స్, చిరు వ్యాపారులు,క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు.

## ' మార్నింగ్ వాక్ లో పాల్గొన్న జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్'.



**హైదరాబాద్/ ఎల్బీనగర్, వార్తప్రభ (నవంబర్7):** మన్సురాబాద్ డివిజన్ పరిధిలో మార్నింగ్ వాక్ లో వివేకానంద నగర్,పార్క్,సహారా రోడ్డు మార్గంలో కాలనీవాసులు,కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తో కలిసి ఎల్బీనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పాల్గొన్నారు. అనంతరం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని జోనల్ కమిషనర్ మాట్లాడారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా బిగ్ బజార్ నుండి సుష్మా వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడతామని, ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటూ, సానిటేషన్ సిబ్బందిని పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, కాలనీ నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

## "ఛట్ పూజా" కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు





**శేరిలింగంపల్లి,నవంబర్ 7 (వార్తాప్రభ):** ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజా సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఛట్ పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా కొలిచే గొప్ప పండుగ ఛట్ పూజ అని ,బీహార్,జార?ండ్ మధ్యప్రదేశ్,ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్,గుజరాత్, గయ,రాంచీ,ఢిల్లీ,ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీకమాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ. ఛట్ పూజను దళ ఛట్,ఛతి, సూర్య షష్ఠి అని కూడా అంటారు. మన ప్రాచీన పండుగల్లో ఛట్ పూజ ఒకటి. భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్య,ఆనందాలను ప్రసాదించమని ప్రార్థిస్తారు. సూర్యుని ఆరాధించడంవల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడాన యమౌతాయని నమ్ముతారు. పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారు. దీపాలు వెలిగించి పండ్లు,ఫలాలు ప్రసాదంగా సమర్పిస్తారు అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి,మంత్రి ప్రగధ సత్యనారాయణ,విష్ణు వర్ధన్ రెడ్డి,రాజేందర్, లక్ష్మణ్,సురేష్ నాయక్,ప్రభాకర్ రెడ్డి,వేణు గోపాల్ రెడ్డి,శ్రీనివాస్, పింటు, రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృష్టితో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి

**ఎల్లారెడ్డి: నవంబర్ 7 (వార్తాప్రభ)** సమిష్టి కృష్టితో ఎల్లారెడ్డి మండలంలో కాంగ్రెస్ బలోపేతం కోసం కృషిచేద్దామని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు అఫిసులో గ్రామ కమిటీ అధ్యక్షులతో సమావేశం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే చర్యలుంటాయన్నారు.

## ఘనంగా బోయిని అనూష మహేష్ జన్మదిన వేడుక

### పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,నవంబర్ 7 (వార్తాప్రభ):** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్ పేట్ గ్రామంలో బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ లో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు పాల్గొని పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా అనే వారు లేక అందురూ ఉండి కూడ కొందరు ఏ ఆసరా లేకుండా బస్ స్టాప్ లోనూ పుట్ పాత్ ల మీద ఆలయాల పరిసరాల్లోనూ తలదాచుకుంటూ దీనమైన స్థితిలో ఉంటారు అని అన్నారు. అలాంటి వారు అందురూ ఈ తీవ్రమైన చలికి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి వారికి మనం చేసేది చిన్నసహాయం కావచ్చు కాని అవసరం ఉన్నవారికి చేస్తే అది మాటలకందని తృప్తిని ఇస్తుంది అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సలీం,వెంకన్న, దేవేందర్,లక్ష్మణ్,నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అతి పవిత్రమైన "చట్ పూజా" లో పాల్గొనటం అదృష్టముగా భావిస్తున్నా.

### -బిజెపి ఓబీసీ నేత బోయిన మహేష్ యాదవ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 7 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ గ్రామంలో గల కయిదమ్మ కుంట చెరువు కోనేరు వద్ద బీహార్ మరియు యూపీ వాసులు అత్యంత పవిత్రంగా కొలిచే కార్తీక మాసంలో భాగంగా వారు నిర్వహించే చట్ పూజా కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (ఓబీసీ మోర్చా) బోయిని మహేష్ యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ మరియు యూపీ రాష్ట్ర ప్రజలు చేసుకునే అతి పవిత్రమైన చాట్ పూజలో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## సామాజిక,ఆర్థిక, విద్య,ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా పూర్తి సమాచారాన్ని సేకరించాలి

### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్

**కామారెడ్డి:నవంబర్ 07. (వార్తాప్రభ):** గురువారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఏ. శరత్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటి సమగ్ర సర్వేను వేగంగా పూర్తి సమాచారం సేకరించాలని, సర్వే లో ఆయా కుటుంబాలు అందించే వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సమాచారం ఉంటేనే అభివృద్ధి ప్రణాళికలు చేపట్టవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రతీ టీమ్ రోజుకు కనీసం 15 గృహాలను సర్వే చేయాలని సూచించారు. జిల్లాలో సర్వే కోసం ఏర్పాటుచేసిన ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్ ల వివరాలను అంతకుముందు కలెక్టర్ వివరించారు.

## గల్లా ఫ్యామిలీ ని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్ బి ఆర్ నాయుడు



**తిరుపతి: నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్ బి ఆర్ నాయుడు తిరుపతి సమీపంలోని అమర రాజా కంపెనీ నందు గల మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి స్వగృహంకి విచ్చేసి గల్లా అరుణ కుమారి, గల్లా రామచంద్ర నాయుడు మరియు గల్లా జయదేవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు , అనంతరం గల్లా ఫ్యామిలీ బి ఆర్ నాయుడు ని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇటీవల విడుదలైన గల్లా అరుణ కుమారి గారి స్వీయ చరిత్ర పుస్తకాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్ బి ఆర్ నాయుడు కి అందించారు. వారు 1000 రూపాయలు డబ్బులు వెచ్చించి పుస్తకాలను తీసుకున్నారు. అదేవిధంగా గల్లా అరుణ కుమారి పుస్తకాలు అమ్మడం ద్వారా వచ్చే మొత్తాన్ని పేద విద్యార్థుల చదువుల కోసం ఉపయోగిస్తున్నందుకు గాను వారు గల్లా అరుణ కుమారిని అభినందించారు.

## బీసీలలో ధైర్యాన్ని నింపిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ- జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి

### తెలంగాణ రాష్ట్రంలో కులగణన దేశానికి ఆదర్శం



**హైదరాబాద్: నవంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో కులగణన మొదలవ్వడానికి అసలైన కారణం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ. ఆయన ఎన్నికల్లో ఇచ్చిన హామీల కారణంగా నేడు కులగణన రాష్ట్రంలో మొదలైంది. పార్టీలకు అతీతంగా రాహుల్ గాంధీపై ప్రశంసలు కురిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శేర్లింగంపల్లి మండలంలోని పలు ప్రాంతాలలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమార స్వామి సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ బీసీలు బాగుపడాలంటే కులగణనతోనే సాధ్యమంటూ బలంగా నమ్మిన వ్యక్తి, శక్తి రాహుల్ గాంధీనే!! ఆయనే కానీ లేకపోయి ఉంటే ఈరోజు ఈ అడుగు పడి ఉండేదా అనే అనుమానాలు కలగకమానవు. ఇక సీఎం రేవంత్ రెడ్డి కూడా ఎంతగానో ఆలోచించి ముందుకు సాగుతూ ఉన్నారు. ఎవరెన్ని అడ్డుకట్టలు వేసినా కూడా ఆయన తన నిర్ణయం మారదంటూ తేల్చి చెప్పారు. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే విషయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిర్ణయాలు కూడా అభినందనీయం. నవంబర్ 6వ తేదీ నుంచి ఈ నెల 30వ తేదీ వరకు జరిగే ఈ సర్వేలో సామాజిక ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను నిర్వహించేలా ఆయన పటిష్ట చర్యలను తీసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 1,17, 44,000 ఇళ్లకు సర్వే చేయనున్నారు. ఒక్కో ఎన్యూమరేటర్కు 150 ఇళ్ళు కేటాయించారు, కుటుంబానికి సంబంధించిన అన్ని రకాల సమాచారం తీసుకుంటారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దు. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులు తెలుసుకునే ప్రయత్నమే ఈ సర్వే అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలి. ప్రభుత్వం తీసుకుంటున్న సమాచారంతో భవిష్యత్లో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం కలుగుతుందన్నది తెలుసుకోవాలి. బీసీల అభివృద్ధికి ఈ సర్వే ఖచ్చితంగా ఓ కీలక మలుపుగా మారుతుందని జాతీయ బీసీ దళ్ ఆశిస్తూ ఉంది తెలిపారు .ఆయనతో రంగారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్ సాయి యాదవ్ వి వెంకటరమణ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోగి రమేష్ వల్ల మైలవరం నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమీ లేదు..

● సొంత కులస్తుల నుంచి డబ్బులు వసూలు చేసిన వ్యక్తి జోగి రమేష్ ● సొంత బాబాయ్ దగ్గర కూడా కమిషన్ తీసుకున్నాడు. ● వీటిపిఎస్ బూడిదను, సబ్ స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్ల పోస్టులను సైతం అమ్ముకున్నాడు. ● ఎట్లా కన్నావమ్మా జగన్మోహన్ రెడ్డి ని అని వ్యాఖ్యానించిన వ్యక్తి జోగి రమేష్. ● సభ్యత గురించి మాట్లాడే నైతికహక్కు జోగి రమేష్ కు లేదు. ● మెలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు



**మైలవరం,నవంబర్ 7 (వార్తాప్రభ) :** జోగి రమేష్ వల్ల మైలవరం నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమీలేద ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట ప్రసాద్ అన్నారు.మైలవరంలో విద్యుత్ సబ్ స్టేషన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం వర్చువల్ గా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ జోగి రమేష్ అనే వ్యక్తి గొంగళి పురుగు లాంటివాడని విమర్శించారు.జోగి రమేష్ ప్రేలాపనలు, 2024 ఎన్నికల ముందు, తాజాగా మైలవరం లో మాట్లాడిన వ్యాఖ్యల గురించి ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.మంత్రి అంటే ఒక ఊరికో, ఒక నియోజకవర్గానికో కాదన్నారు.ఎప్పుడు లేని విధంగా గత 40 ఏళ్ల చరిత్రలో వీటిపిఎస్ బూడిదకు కౌంటర్లు పెట్టి మరి అమ్ముకున్న చరిత్ర జోగి రమేష్ ది అని పేర్కొన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వైసీపీ శ్రేణులు వద్ద డబ్బు లు దండుకున్న వ్యక్తి జోగి రమేష్ అని ఆరోపించారు.ఈ నియోజకవర్గంలో వైసీపీ కేడర్ కు బిల్లులు చెల్లించాడానికి 20 నుంచి 30 శాతం కమిషన్లు తీసుకు న్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. 2019 లో మైలవరం వైకాపా సీటు త్యాగం చేశాడో, అమ్ముకున్నాడో మైలవరం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నా రు. మరి పెడనలో సీటు త్యాగం చేసిన వ్యక్తి కి నువ్వేంన్యాయం చేశావని జోగి రమేష్ ను ప్రశ్నించారు. 2024లో నువ్వు ఎమ్మెల్యే గా ఉన్న నియోజక వర్గంలో నీకు ఎందుకు సీట్ కేటాయించ లేదని, మళ్లీ వేరే నియోజకవర్గంలో నీకు ఎందుకు సీటు ఇవ్వాల్సి వచ్చిందని ప్రశ్నించారు.అతీగతీ లేక పెనమలూరు లో జోగి రమేష్ ను వైకాపా నిలబెడితే జిల్లాలోనే అత్యంత భారీ ఓట్ల తేడాతో ఓటమిని చవిచూశాడని వసంత ఎద్దేవా చేశారు.ఎన్టీఆర్ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో మైలవరం నియోజకవర్గ చరిత్రలో అత్యంత భారీ మెజారిటీతో గెలిచానన్నారు.కొత్తగా సభ్యత గురించి జోగి రమేష్ పాఠాలు చెప్పడం విడ్డూరం గా ఉందన్నారు.జోగి రమేష్ నుంచి ఈ రాష్ట్రంలో సభ్యత, సంస్కారం గురించి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఎవరికీ లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి గారి ని తాను ఎప్పుడు ఏకవచనంతో సంభోదించలేదన్నారు.కానీ 2009లో గెలిచిన జోగి రమేష్ అప్పట్లో జగన్మోహన్ రెడ్డి గారిని ఎట్లా కన్నావమ్మా విజయమ్మ అంటూ అసెంబ్లీలో ఎద్దేవా చేశారని కృష్ణప్రసాద్ గుర్తు చేశారు.ఆ సమయంలో జోగి రమేష్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి శిష్యుడు అని గుర్తు లేదా అంటూ ఆయన ప్రశ్నిం చారు.అసలు జోగి రమేష్ నైజం ఐన కాడికి దోచుకోవడమే అన్నారు.జోగి రమేష్ లాంటి నయవంచుకుని మాటలు విని 151 అసెంబ్లీ స్థానాల నుంచి 11 స్థానాలకు వైసీపీ దిగజారిపోయిందన్నా రు.ఇదే విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి అంతర్మథనం చేసుకోవాలన్నారు.వైసీపీ ప్రభుత్వంలో జోగి రమేష్ కు మంత్రి పదవి రాకముందు జగన్మోహన్ రెడ్డి గురించి ఏమేమి వ్యాఖ్యలు చేశారో అందరికి తెలుసన్నారు.ఎన్నికల అనంతరం కూడా పెనమలూరులో జోగి రమేష్ కు ఎన్నికల నిధులు తక్కువ ఇచ్చారని జగన్మోహన్ రెడ్డి ని దూషించా రని తెలిపారు.రెండు నెలల క్రితం జనసేన పార్టీలో చేరేందుకు పవన్ కళ్యాణ్ కార్యాలయం చుట్టూ తిరిగిన విషయం కూడా ఈ ప్రాంత ప్రజలకు తెలుసన్నారు.సబ్టేషన్లో షిఫ్ట్ ఆపరేటర్ పోస్టు కి జి.కొండూరు చెందిన నిరుద్యోగి, సొంత కులస్తుడి నుంచి 7 లక్షల రూపాయలు వసూలు చేసిన ఘనత జోగి రమేష్ దే అన్నారు.జోగి రమేష్ చేసిన వెకిలి చేష్టలు, లేకి చేష్టలు ప్రజలందరికీ తెలుసన్నారు.వైసీపీ లో వున్నప్పుడు తాను విధానపరమైన విమర్శలు చేశాను తప్పితే, ఎప్పుడూ అసభ్యకర పదజాలం వాడలేదన్నారు. మైలవరం నియోజవర్గంలో వరదలు వచ్చి ప్రజలందరూ ఎంతో ఇబ్బందులు పడుతుంటే జోగి రమేష్ కనీసం మానవీయ సాయం కూడా వీసమెత్తు చేయకుండా, కనీసం భరోసా కూడా ఇవ్వలేదన్నారు.మళ్లీ తాజాగా మైలవరంలో తగుదునమ్మా అంటూ అడుగుపెట్టి గతం గురించి మాట్లాడవద్ద ని చెబుతున్నాడని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా తాను వ్యవహరిస్తానని, అరిచే కుక్క కరవదు, కరిచే కుక్క అరవదు అని హెచ్చరించారు.జోగి రమేష్ అనే వ్యక్తి ఇక శాసనసభలో శాశ్వతంగా అడుగు పెట్టడని ఎమ్మెల్యే వసంత స్పష్టం చేశా రు.జోగి రమేష్ కి ఇప్పుడు ఇన్ని ఆస్తు లు ఎక్కడినుంచి వచ్చాయని వసంత ప్రశ్నించారు.విలాసవంతమైన ఇల్లు కట్టుకున్నాడని, హైదరాబాదులో కూడా భూములు కొనుగోలు చేశాడని తెలిపారు.అక్రమంగా భూములు కుమారుని పేరున పెట్టి అతడిపై కేసులకు జోగి రమేష్ కారకుడయ్యాడని అన్నారు.తన సొంత బాబాయ్ దగ్గర కూడా కమిషన్లు వసూలు చేసి గతంలో వైకాపా ప్రభుత్వం నుంచి రాయితీలు ఇప్పించాడని పేర్కొన్నారు.చిరు ఉద్యోగుల నుంచి, బూడిద, ఇసుక, మట్టి నుంచి కూడా కౌంటర్లు పెట్టి మరీ సొమ్మును దండుకున్నాడని పేర్కొన్నా రు.మైలవరం నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ దొంగలు తిరిగి వస్తున్నారని శాసనసభ్యులు కృష్ణప్రసాదు అన్నారు.

## పట్టభద్రుల ఓట్ల నమోదుకు భారీ స్పందన

● 20 లక్షలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యాన్ని బలపరుస్తూ నిరుద్యోగులంతా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలి

● పెట్టుబడులు, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా కూటమి ప్రభుత్వ పాలన తీరును చూసి వైసీపీ బయపడి పోటినుంచి తప్పుకుంది

● మూల్పూరి సాయి కళ్యాణి, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 7 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పెట్టుబడులు, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా కూటమి ప్రభుత్వ పాలన తీరును చూసి వైసీపీ బయపడి పోటినుంచి తప్పుకుందని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలిపారు. గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు పట్టభద్రుల నుంచి ఫారం-18 ఓటరు నమోదు పత్రలను సేకరించి బుధవారం సాయంత్రం కృష్ణా జిల్లా, బాపులపాడు మండల కార్యాలయంలో ఎమ్మెర్వో నాగభూషణంకు సాయి కళ్యాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి, పుట్టా సురేష్ పాల్గొన్నారు. అనంతరం సాయి కళ్యాణి మాట్లాడుతూ, 20 లక్షలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యాన్ని బలపరుస్తూ నిరుద్యోగులంతా కూటమి ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల కూటమి ఎమ్మెల్సీఅభ్యర్థి, మాజీ మంత్రివర్యులు, విద్యావేత్త, ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలని కోరారు. గతంలో ఎన్నడూలేని విధంగా పట్టభద్రుల ఓటు నమోదుకు యువత, మహిళలు, ఉద్యోగస్తుల నుంచి విశేష స్పందన వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. గత నెలలో మానివాసంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటు నమోదు శిబిరానికి విశేష స్పందన లభించిందని, ఇప్పటివరకు తమ ద్వారా 600పైన పట్టభద్రుల ఓటు నమోదు చేపించామని ఈసందర్భంగా సాయి కళ్యాణి తెలిపారు. ఇంకా ఓటు నమోదు చేసుకొని పట్టభద్రులు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సాయి కళ్యాణి పిలుపునిచ్చారు.

## చిన్న మధ్యతరగతి వ్యాపారులకు స్వల్ప వడ్డీకే ఋణాలు..

● గోదావరి -కృష్ణా కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎం.జీవన్.



**చల్లపల్లి,అవనిగడ్డ: నవంబర్ 7 (వార్తాప్రభ) :** చిన్న, మధ్యతరహా వ్యాపారులకు తక్కువ వడ్డీకి పెట్టుబడి రుణాలు అందించి వారి ఆర్థిక ప్రమాణాలు పెంపొందించడమే లక్ష్యంగా గోదావరి కృష్ణా కో ఆపరేటివ్ సొసైటీ స్థాపించినట్లు సొసైటీ చైర్మన్ మేడూరి జీవన్ తెలిపారు.గురువారం స్థానిక పోలీసు స్టేషన్ రోడ్డులోని సొసైటీ చల్లపల్లిశాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ జీవన్ మాట్లాడుతూ విజయవాడ కేంద్రంగా 2019 లో ప్రారంభమైన తమ సొసైటీ వినియోగదారులకు నమ్మకమైన సేవలందిస్తూ అచిరకాలంలోనే ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా 12 శాఖలతో బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు.చిన్న , మధ్యతరహా వ్యాపారులు ఆర్థిక అవసరాలకోసం కాల్ మనీ బారినపడి ఇబ్బందులు పడకుండా వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చాలనే మహోన్నత లక్ష్యంతో తమ సంస్థ బ్యాంకింగ్ రంగాన్ని వారికి చేరువ చేస్తుందన్నారు.సిబిల్ స్కోర్ , అధీకృత ఆదాయ ధృవీకరణ లేకుండా కనీస డాక్యుమెంటేషన్ తో చిరు వ్యాపారులకు స్వల్ప వడ్డీకే ఋణాలు అందిస్తున్నామన్నారు.తమ సంస్థలో లాకర్ సదుపాయాలతో పాటు బంగారంపై ,మార్టిగేజ్ రుణాలు తక్కువ వడ్డీకి ఇవ్వడంతో పాటు డిపాజిట్లపై అధిక ఆదాయం అందిస్తున్నట్లు చెప్పారు.ప్రతి మండలంలో తమ సంస్థ శాఖలు ఏర్పాటు చేసి ప్రతి శాఖ పరిధిలో పదివేల మందికి ఉపాధి కల్పనే ధ్యేయంగా భావిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చైర్మన్ ఎం.జీవన్ వివరించారు.ఈ సమావేశంలో చల్లపల్లి శాఖ మేనేజర్ బుద్ధ మోహనకృష్ణ కిషోర్, చింతా సత్యనారాయణ మూర్తి,కరమతుల్ల మహమ్మద్, శివరామకృష్ణ, వెంకటేష్,హరేంద్ర, ఐటి వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృష్ణ యూనివర్సిటీ అంతర కళాశాల కబడ్డీ పోటీలు



**మైలవరం, నవంబర్ 7 (వార్తాప్రభ) :** డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృష్ణ యూనివర్సిటీ అంతర కళాశాల కబడ్డీ (మహిళలు) పోటీలు గురువారం జరిగాయి. ఈ పోటీలను లకిరెడ్డి బాలి రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కె. అప్పారావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని చదువుతో పాటు క్రీడల్లోనూ రానించా లని అన్నారు. ఎంతోమంది మహిళలు క్రీడల్లో తమ ఖ్యాతిని చాటుకున్నారని గుర్తు చేశారు.ఈ పోటీలకు వివిధ కళాశాలలకు చెందిన 8 జట్లు పాల్గొన్నా యి.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు కూటమి సర్కార్ కరెంట్ షాక్ ఇచ్చింది-బొర్రా కిరణ్

● మైలవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద దగ్గర నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ నేతలు

● విద్యుత్తు చార్జీలు పెంపుదల నిర్ణయా న్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్





**మైలవరం,నవంబర్ 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రజలకు ఎన్డీఏ కూటమి సర్కార్ కరెంట్ షాక్ ఇచ్చింద ని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు బొర్రా కిరణ్ అన్నారు.విద్యుత్తు సర్దుబాటు చార్జీల పేరుతో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం మోపడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ ఆధ్వర్యంలో గురువారం మైలవరం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్లకార్డులు, లాంతర్లు తో నిరసన వ్యక్తంచేశారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం కుడి చేత్తో ఇస్తూ ఎడమ చేత్తో ప్రజల దగ్గర నుంచి వసూళ్లకు పాల్పడుతుందని ఆరోపించా రు.జగన్ బాటలోనే ఈ కూటమి ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. ఎన్నికల్లో మేనిఫెస్టోలో అమలు పరచలే ని హామీలు ఇచ్చి అవి అమలు చేయకుండా ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు.ఏపీ నియంత్ర ణ మండలి తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపటం పై అభ్యంతరం వ్యక్తం చేశారు.విద్యుత్తు సర్దుబాటు చార్జీల భారం అప్పటి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిదేనని కూటమి ప్రజాప్రతినిధులు మాట్లాడటం బాధాక రం అన్నారు.రాష్ట్ర ప్రజలపై రూ.వేల కోట్ల భారం మోపడం వల్లే ప్రజలు వారిని కాదని మీకు అధికారం ఇచ్చారని,కానీ మీరు వైకాపా చేసిన పాపం అని నమ్మించి ప్రజల దగ్గర దోచుకోవటానికి సిద్ధమయ్యారా? కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయడమే ప్రజలు చేసిన పాపమా ? అని ప్రశ్నించారు.విద్యుత్తు కొనుగోళ్లలో అవ కతవకలు జరిగాయని గతంలో మీరు ప్రతిపక్షంలో వున్నప్పుడు చెప్పారని, ఇప్పుడు దానిపై ఏం చర్యలు తీసుకుంటున్నారని కిరణ్ ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ప్రజలకు హై ఓల్టేజ్ షాక్ ఇచ్చారని అన్నారు.ఇప్పటికే రూ. 6 వేల కోట్ల భారాన్ని మోపి,ఇది చాలదన్నట్లు ఇంకో రూ.12 వేల కోట్ల భారం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని పేర్కొన్నారు. సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై వేసిన రూ.18 వేల కోట్ల భారాన్ని తక్షణమే రద్దు చేయాలని బొర్రా కిరణ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్,మైలవరం నియోజకవర్గం, మండలం నాయకులు శీలం రామకృష్ణ ,దోసపాటి గిరి కుమార్, పిట్టల నాగేశ్వరరావు,అన్నవరపు దుర్గారావు,మసనం సుధాకర్,అడ్డగిరి ముసలయ్య,అక్కల ప్రసాద్,చెఱుకు ఆనందరావు,యు.శ్రీను, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణాంతక వ్యాధి క్యాన్సర్ పై విజయం సాధిద్దాం



**కృత్తివెన్ను,నవంబర్ 7 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలోని కృత్తివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోమరియు లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నేషనల్ క్యాన్సర్ అవేర్నెస్ డే ను గురువారం పీహెచ్సీ వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా క్యాన్సర్ తీవ్రత పెరుగుతున్నందువల్ల వల్ల ప్రజలు అందరూ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి వుండాలని తెలియపరిచే ఉద్దేశంతో సీతనపల్లి కూడలి వరకు ర్యాలీ నిర్వహించామని క్యాన్సర్ పై విజయం - స్క్రీనింగ్ తోనే సాధ్యం అనే నినాదం తో ర్యాలీ నిర్వహించడం జరిగింది అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాయి సందీప్ మరియు వైద్యాధికారిణి మిధున తెలిపారు. నవంబర్ 14 నుంచి అన్ని హెల్త్ అండ్ వెల్నెస్ సెంట్రెస్ పరిధి లో ఇంటిటికీ క్యాన్సర్ స్క్రీనింగ్ అనే కార్యక్రమం మొదలవుతుంది అని ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ వంటి వ్యాధుల లక్షణాలు ఎవరికైనా ఉన్నాయా అని స్క్రీనింగ్ చేయడం జరుగుతుంది అని వైద్యులు తెలిపారు. ప్రజలందరూ అవగాహన కలిగియుండి ఆయా వ్యాధుల లక్షణాలు వుంటే వారి పరిధిలో గల ఏఎన్ఎం లేదా ఎం ఎల్ హెచ్ పి ఎస్ మరియు ఆశా వర్కర్లను సంప్రదిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు రెఫరల్ విధానం ద్వారా పరీక్షలు చేసి పగు సలహాలు సూచనలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులతో పాటుగా కృత్తివెన్ను మరియు లక్ష్మీపురం పీహెచ్సీలకు చెందిన వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఎమ్మెల్ హెచ్ పి ఎస్ లు ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం సీసాలు స్వాదినపరచుకొని ఇద్దరి పై కేసులు నమోదు



**నూజివీడు,నవంబర్ 7 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు జరిపిన దాడులలో నూజివీడు మండలం, పల్లెర్లమూడి గ్రామమునకు చెందిన జుజ్జువరపు రత్న కుమార్, తండ్రి వెంకట రత్నం అను అతనిని అదుపులోనికి తీసుకోని (06) మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని అనంతరం నూజివీడు మండలం అన్నవరం గ్రామమునకు చెందిన మరీదు వెంకటేశ్వరరావు తండ్రి చెన్న కేశవ రావు అను అతనిని అదుపులోనికి తీసుకోని (08) మద్యం సీసాలు స్వాదినపరచుకొని ఇద్దరి పై కేసులు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య గారు తెలిపినారు. నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు ముసునూరు చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన, నాటు సారాయి తయారుచేసిన, అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం సప్లై చేసే బెల్లం వ్యాపారుల పైన మరియు నాటు సారాయి తయారీకి ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులను నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ. మస్తానయ్య హెచ్చరించినారు.

## ప్రభుత్వ స్థలం ఆక్రమణ..

● పట్టించుకోని పంచాయతీ అధికారులు





**కంకిపాడు,నవంబర్ 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పోరంబోకు స్థలాలను ఇష్టానుసారంగా ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టి కార్యకలాపాలు చేపడుతున్న అక్కడ ఏమి జరుగుతుందో తెలిసినా కూడా... తెలియనట్టు ఉండటం... ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం తో అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని మద్దూరు గ్రామంలోని, దుర్గాపురం స్థానిక వాటర్ ట్యాంకు సమీపంలోని పంచాయతీ స్థలమును ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టి, చర్చి కడుతున్నానని చెప్పడం పలు విమర్శలకు దారి తీసింది. గ్రామంలోని పలుచోట్ల కట్ట వెంబడి ఒకరిని చూసి మరొకరు ఇష్టానుసారంగా ఆక్రమించి చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఆక్రమణలు చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవడంతో ఇదే అదునుగా తీసుకొని ప్రభుత్వ స్థలం ఆక్రమించి షెడ్డు నిర్మిస్తున్నారు. ఇంత జరుగుతున్న పంచాయతీ అధికారులు దృష్టి సారించకపోవడం... స్థానికులు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడంతో. ఎంపీడీవో, రెవెన్యూ, కలెక్టర్, పంచాయతీరాజ్ మంత్రి పవన్ కు ఫిర్యాదును రిజిస్టర్ పోస్ట్ చేసినట్టు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. పంచాయతీ అధికారులు, మండల స్థాయి అధికారులు స్పందించకపోవడం ప్రభుత్వ ఆస్తులు ఏమైపోయినా మాకెందుకులే అనే విధంగా...ఆర్థిక ప్రయోజనాలు ఆశించి... గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు గ్రామస్తులు నుంచి వెళ్ళు తున్నాయి.

## అక్రమంగా పట్టుబడిన ఇసుకను వేలం పాట



**కంచికచర్ల,నవంబర్ 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వ అనుమతులు లేకుండా వివిధ రకాలుగా పట్టుకున్న ఇసుకను ఈనెల 13.11.2024-ఉదయం 1గంటకుకంచికచర్ల తాసిల్దార్ కార్యాలయం వద్ద వేలంపాట నిర్వహించనున్నట్లు మండల తాసిల్దార్ జాహ్నవి గురువారం ఒక ప్రకటన ద్వారా మీడియాకి తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూకంచికచర్ల మండలము గండేపల్లి, మొగులూరు, నక్కలంపేట మరియు చెవిటికల్లు గ్రామములలో సుమారుగా 105 టన్నులు వివిధ రకాలుగా అక్రమ తరలిస్తున్నఇసుకను పోలీసు వారు పట్టుకొని తహసిల్దార్ వారి కార్యాలయమునకు అప్పగించిన ఇసుకను బహిరంగ వేలము నిర్వహించుటకు గాను నిశ్చయించి వేలము నోటీసు జారీ చేయడమైనది.కావున సదరు ఆదేశముల మేరకు ది: 13.11.2024 మధ్యాహ్నం 1.00 గంటకు తహసిల్దార్ వారి కార్యాలయం వద్ద వేలం వేయనున్నట్లు ఈ వేలం నందు పాల్గొను వారు పైన తెలిపిన తేదీల లో పాల్గొనవలసినదిగా తెలియపరచడమైనది.

## ఎక్సైజ్ కేసుల్లో 8 మంది బైండ్ ఓవర్





**జి.కొండూరు,నవంబర్ 7 (వార్తాప్రభ) :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మైలవరం పరిధిలోని జి.కొండూ రు,రెడ్డిగూడెం మండలాల్లో పాత కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న 8మంది పై ఆయా మండలాల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాస్ గురువారం తెలిపారు.జి.కొండూరు లో 5 మంది ని,రెడ్డిగూడెంలో 3 మంది ని తహశీల్దార్ల ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. అలాగే 10 మద్యం దుకాణాల క్యాషియర్ లు, సేల్స్ మాన్ లతో సమావేశం ఏర్పాటు చేసి మద్యం అమ్మకాల విధి విధానాలు,ఎం ఆర్ పి ధరకే అమ్మకాలు చేయాలని,ఒక వ్యక్తికి మూడు బాటిల్స్ కంటే మించి ఇవ్వరాద ని , 21 సంవత్సరాల వయస్సు లోపు వారికి మద్యం అమ్మకూడదని,బెల్ట్ షాపులకు మద్యం అమ్మకాలు చేయవద్ద ని సూచించామని తెలిపారు.విధి విధా నాలు ఉల్లంఘించిన వారిపై మొదటి కేస్ కు రూ.5 లక్షలు జరిమానా,రెండవ కేస్ కు లైసెన్స్ రద్దు చేయడం జరుగు తుందని హెచ్చరించినట్లు శ్రీనివాస్ తెలిపారు.మద్యం షాపుల వద్ద ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించామన్నారు.మద్యం షాప్ పరిసర ప్రాంతాలలో ఎవరైనా మద్యం అమ్మినట్లు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని తెలియజేశారు.

# విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణంతో నాణ్యమైన విద్యుత్తు సరఫరా సాధ్యం - ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

● మైలవరంలో విద్యుత్ ఉపకేంద్రాన్ని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ● కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి కలెక్టర్ నిధి మీనా, విజయవాడ ఆర్డీవో సిహెచ్. చైతన్య









**మైలవరం,నవంబర్ 7 (వార్తాప్రభ) :** మైలవరం, జి.కొండూరు పట్టణ,గ్రామ ప్రాంత విద్యుత్తు వినియోగ దారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించాలనే లక్ష్యంతో విద్యుత్ ఉపకేంద్రాన్ని నిర్మించి నట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.టాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ట్రాన్స్ కో )ఆధ్వర్యంలో మైలవరంలో రూ. 28.78 కోట్లు తో నిర్మించిన 132/33 కె.వి. విద్యుత్ ఉప కేంద్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గురువారం సీఆర్డీఏ పరిధిలోని తాళ్లాయపాలెం నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. మైలవరం విద్యుత్ ఉపకేంద్రం వద్ద ప్రారంభోత్సవ కార్యక్రక్రమాన్ని జిల్లా ఇంచార్జి కలెక్టర్ నిధి మీనా, శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, ఆర్డీవో సిహెచ్. చైతన్య, ట్రాన్స్ కో ఉన్నతాధికారులు, అధికారులు బిగ్ డిజిటల్ స్క్రీన్ పై తిలకించారు. అనంతరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ మైలవరంలో నిర్మించిన 132/33 కె.వి విద్యుత్తు ఉప కేంద్రాన్ని 2019లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే రూ.25 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించి 80 శాతం పనులు పూర్తి కావడం జరిగిం దన్నారు.గత ప్రభుత్వం మిగిలిన పను లు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసింద న్నారు.తిరిగి తమ ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సబ్ స్టేషన్ పనులను పూర్తి చేసి వినియోగం లోకి తీసుకురావడం సంతోషదాయకమ న్నారు.ఈ ఉపకేంద్రం ఏర్పాటుతో మైలవరం, జి.కొండూరు మండలాల్లో నాణ్యమైన,నిరంతర విద్యుత్ సరఫరాకు అవకాశం కలిగిందన్నారు. మైలవరం పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందు చూపుతో ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుతో లో-ఓల్టేజీ, బ్రేక్ డౌన్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. తద్వారా నాణ్యమైన విద్యుత్ ను రైతులకు పగటిపూట 9 గంటల విద్యుత్ సరఫరాకు వీలు కలిగిం దని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి, తహశీల్దార్ జి.బాలకృష్ణ రెడ్డి,ఎంపిడివో పి.అనురాధ,గ్రామ సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి, ట్రాన్స్ కో ఎస్ఇ ఎ. మురళి మోహన్,డిఇఇ వసంతరావు, మైలవరం ఏడీఇ ఐ.సుధాకర్, ఏఇ రమేష్, సబ్ ఇంజనీర్ నటరాజ్, స్థానిక నాయకులు అక్కల రామ్మోహనరావు (గాంధీ),నూతులపాటి బాల కోటేశ్వర రావు,ట్రాన్స్ కో అధికారులు, తదితరు లు పాల్గొన్నారు.

# డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గంగా రాజ్ కుమార్ యాదవ్



**తిరుపతి,నవంబర్ 7 (వార్తాప్రభ) :** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల కోసం నిర్వహించిన టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ ఎన్నికలలో గంగా రాజ్ కుమార్ యాదవ్ అఖండ మెజారిటీతో గెలుపొందారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనంలోని టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ నందు డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గంగా రాజ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా తక్షణమే సమస్య పరిష్కరించేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటివరకు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులకు ఎలాంటి చిన్న సమస్య వచ్చినా పట్టించుకునేవారు లేరని ఇకపై అందరికీ నేను ఉంటానని భరోసా ఇచ్చారు. ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీల అయినా ఉద్యోగులపై అధిక వడ్డీ భారం పడకుండా వడ్డీ రేటును తగ్గించడానికి కృషి చేస్తానని, సభ్యులకు లోన్ మంజూరు కోసం లెక్క కట్టే 20 సార్లు ఉన్న బేసిక్ పె 30 సార్లు మార్చడానికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా బ్యాంక్ సభ్యులకు సకాలంలో డివిడెంట్ అందేలా కృషి చేస్తానన్నారు .డివిడెంట్ పై ప్రస్తుతం ఇస్తున్న 15.63 శాతం వడ్డీ రేటును 20% నుండి 25% వరకు పెంచడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు .సభ్యులకు ఫిక్స్ డిపాజిట్లు పై అత్యధికంగా తొమ్మిది పర్సెంట్ నుండి పది పర్సెంట్ వరకు వడ్డీని ఇచ్చే విధంగా చూస్తానన్నారు. టీటీడీ లో విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు కూడా టీటీడీ ఎంప్లాయిస్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం ఇచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా టీటీడీ ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. టీటీడీ ఉద్యోగులకు ప్రస్తుతం ఇచ్చిన ఇంటి స్థలంలో పూర్తిగా టీటీడీ నిధులతో అభివృద్ధి పనులు జరిగాలా చేస్తానని తెలిపారు. టిటిడిలో ఇప్పటివరకు ఎవరైతే విధులు నిర్వహిస్తున్నారో వారందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం నందు తిరుపతిలో చిన్న మరిన్ని కార్పొరేట్ హాస్పిటలకు అందుబాటులోకి తీసుకొని వచ్చేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# 14న మండల సర్వసభ్య సమావేశం..

**గుడివాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** గుడివాడ మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ గద్దె పుష్పరాణి అధ్యక్షతన ఈనెల 14వ తేదీ (గురువారం) మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపిడిఓ బి.వై విష్ణుప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జరగవలసి యున్న సమావేశము అనివార్య కారణముల వలన ఉదయం 10 గంటలకు మార్చబడినదనీ, కావున మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు జరుగనున్న ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలనీ ఎంపిడిఓ కోరారు.

# ఆసుపత్రిలలోని మహిళా ఉద్యోగినులపై లైంగిక వేధింపులు

● ఆసుపత్రి వర్గాలు పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలి ఏలూరు జిల్లా పోలీసు ఏఆర్ డిఎస్పీ వి.జి. శ్రీహరి





**నూజివీడు,నవంబర్ 7 (వార్తాప్రభ) :** ఆసుపత్రిలలోని మహిళా ఉద్యోగినులపై లైంగిక వేధింపులు జరగకుండా వారి రక్షణకు ఆసుపత్రి వర్గాలు పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా పోలీసు ఏఆర్ డిఎస్పీ వి.జి. శ్రీహరి చెప్పారు. ఆసుపత్రులలో మహిళా డాక్టర్లు, ఆరోగ్య సంరక్షణ సహాయకులు, కార్మికుల రక్షణ పరిశీలనకై నియమించిన కమిటీ సభ్యులు గురువారం స్థానిక గిఫర్డ్ వె-ఎమోరియల్ ఆసుపత్రిలో మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బందికి ఏర్పాటుచేసిన భద్రతా చర్యలపై భద్రతా ఆడిట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిసి కెమెరాలు, సిసి కెమెరాలు పర్యవేక్షణ కేంద్రం, మహిళా వైద్యులు, మహిళా సిబ్బంది విశ్రాంతి ప్రదేశాలు, ఆ ప్రాంతంలో రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీహరి మాట్లాడుతూ కోల్కతాలోని ఒక ఆసుపత్రిలో మహిళా వైద్యురాలిపై ఇటీవల జరిగిన లైంగిక వేధింపుల సంఘటన నేపథ్యంలో 100 పడకలు పైబడిన ఆసుపత్రులలో మహిళా వైద్యులు, మహిళా సిబ్బందికి భద్రతను మెరుగుపరచడానికి మరియు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడానికి అవసరమైన సూచనలు అందించేందుకు జిల్లా స్థాయిలో కమిటీ ని ఏర్పాటు చేసిందని, సదరు కమిటీ జిల్లాలోని 100 పడకలు పైబడిన ఆసుపత్రులను పరిశీలించి వాటిలో మహిళా వైద్యులు, మహిళా సిబ్బందికి భద్రతను మెరుగుపరచడానికి మరియు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడానికి అవసరమైన సూచనలపై నివేదిక అందించడం జరుగుతుందన్నారు. ఆసుపత్రులలో రోగుల ఆరోగ్య పరిరక్షణ విధులు నిర్వర్తించే మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బందికి గట్టి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఆసుపత్రివర్గాలపై ఉందన్నారు. మహిళల వార్డులు, మహిళా డాక్టర్లు, వైద్య సిబ్బంది విశ్రాంతి ప్రాంతాలలోని కారిడార్లలో నిఘా కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, వాటితోపాటు, భద్రతా సిబ్బందిని కూడా ఏర్పాటుచేయాలన్నారు. ఆసుపత్రిలోకి ముఖ్యంగా రాత్రి సమయాలలో వచ్చే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఆకతాయిలు, మద్యం సేవించి అల్లరి చేసే మూకలను ఆసుపత్రిలోకి అనుమతించకుండా భద్రతా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడేవారిపై చట్టరీత్యా తీసుకునే చర్యలు, శిక్షలకు సంబందించిన వివరాలను ఆసుపత్రులలో ప్రదర్శించాలన్నారు. గిఫర్డ్ ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పి. శ్యాం మోజెస్, అడ్మినిస్ట్రేటర్ పి. ప్రసంగి, డా. ప్రవీణ్ కుమార్ డా. దీప్తి చిన్నం, కమిటీ సభ్యులు చప్పిటి దుర్గాప్రసాద్, డా. పద్మజా రాణి, డా. వి. శారద, డా. షేక్ హాఫీజా, రాధాకృష్ణ, శేషుకుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ రాధాకృష్ణ, పోలీసు సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు విధుల బహిష్కరణ..



**గుడివాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** సీనియర్ న్యాయవాది నంద్రు శ్రీరామ్మూర్తి (నందిగామ) పై అక్రమ కేసు నమోదు చేసిన నేపథ్యంలో గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ముందుగా స్థానిక ఏలూరు రోడ్ లోని కోర్టు భవనాల సముదాయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొల్లవరపు అజయ్‌బాబు మాట్లాడుతూ న్యాయవాదులపై అక్రమంగా కేసులు బనాయించడం దారుణమని మండిపడ్డారు. వెంటనే కేసు ఉపసంహరించుకోవాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తుమ్మలచర్ల శ్రీనివాసరావు, సభ్యులు చోరగుడి కుటుంబరావు మరియు న్యాయవాదులు వీరబత్తిన సుధాకార్, సిహెచ్ సూర్యరావు, సయ్యద్ అజీమ్, నత్త జోజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వి.కె.ఆర్ & వి.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో 'స్కిల్ ఇంటర్న్ ప్రైవేట్ లిమిటెడ్' చే ప్రాంగణ ఎంపికలు



**గుడివాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** స్థానిక వీ.కే.ఆర్, వీ.యన్.బి అండ్ ఏ.జి.కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో బుధవారం బెంగళూరుకి చెందిన 'స్కిల్ ఇంటర్న్ ప్రైవేట్ లిమిటెడ్' హెచ్.ఆర్ మేనేజర్ సంఘవి బీ.టెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు చేపట్టారు. విద్యార్థులకు వ్రాతపరిక్ష మరియు ఇంటర్వ్యూలను నిర్వహించారు. మొత్తం 160 మంది విద్యార్థులు పాల్గొనగా ఎలక్ట్రానిక్స్ విభాగం నుండి 16 విద్యార్థులు, కంప్యూటర్ బ్రాంచస్ నుండి 31 మంది విద్యార్థులు, మెకానికల్ నుండి ఒకరు, ఎమ్.బి.ఏ నుండి ఒకరు మొత్తం 49 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్.హెచ్.వి. ప్రసాదరావు తెలిపారు. వీరి వార్షిక జీతం నాలుగు లక్షల ఇరవై వేల రూపాయలుగా కంపెనీ మేనేజర్ సంఘ నియామక పత్రాలను అందజేశారు. నియామకం పొందిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, ప్రిన్సిపాల్ డా॥ ఎస్.హెచ్.వి. ప్రసాద రావు, డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.నవీన్, ట్రైనింగ్ ఆఫీసర్ ఎన్.ధనుంజయరావు, డీన్లు, విభాగాధిపతులు తదితరులు అభినందించారు.

# ఘనంగా డాక్టర్ గోర్జి జన్మదిన వేడుకలు..



**గుడివాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** వెలమ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ 64వ జన్మదిన వేడుకలు వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘ సభ్యులు పాల్గొని.. కేక్ కట్ చేసి తదనంతరం సభ్యులందరూ కూడా డాక్టర్ ని దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెలమ సంక్షేమ సంఘ కార్యదర్శి గులిపల్లి ప్రభాకర్ రావు మాట్లాడుతూ పేదల డాక్టర్ గా, సంఘ సేవకునిగా గుడివాడలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ గోర్జి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గంట ఆనంద్, కోశాధికారి వరే శ్రీనివాస్, ముదేడ్ల శ్రీధర్, వంగపండు బ్రహ్మాజీ, బాబు గేదల రమేష్, మూదేడ్ల సూర్యనారాయణ, రెడ్డి షణ్ముఖ మూకల సత్యనారాయణ, పోరాడ మధు యంద్రపు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ సెన్సస్ సర్వే 2024 పై శిక్షణా కార్యక్రమం..



**గుడివాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** గురువారం గుడివాడ రూరల్ మండలం లోని గ్రామ సచివాలయ సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన Skill Census Survey 2024 పై ఎంపీపీ శ్రీమతి గద్దె పుష్ప రాణి అధ్యక్షతన ఎంపీడీవో విష్ణు ప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరం నందు Skill Survey App ఉపయోగించు విధానం మరియు యువత నైపుణ్యాల పై తీసుకోవలసిన సమాచారం పై శిక్షణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జుూా=ఐ జి.శ్రీనివాసరావు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రాచకొండ సిపి.

● మహిళా రక్షణకు ప్రాధాన్యత సిపి సుధీర్ బాబు.



**హైదరాబాద్/ఎల్బీనగర్,నవంబర్ 7 (వార్తాప్రభ) :** బీబీనగర్ పోలీస్ స్టేషన్ ను రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్,పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల వంటి అంశాలను సమీక్షించారు.సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో సిఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్సైలు రమేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మసిముక్కు వేణుకు కుదరవల్లి ప్రజల అభినందనలు..



**గుడివాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** కుదరవల్లి సచివాలయం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం కు వస్తున్న వృద్ధుల ఇబ్బంది తొలగించిన కుదరవల్లి టిడిపి పార్టీ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ మసిముక్కు వేణుగోపాల్ రావు.. కుదరవల్లి సచివాలయం డాక్టర్ మరియు స్టాఫ్ వేణుని కలిసి పెద్దవారు వృద్ధులు సచివాలయం హాస్పిటల్ దగ్గర మెట్లకు రైలింగ్ లేక నానా ఇబ్బంది పడుతున్నారని.. సచివాలయం బిల్డింగ్ కట్టారు గాని, మెట్లకి రైలింగ్ వేయలేదని పెద్దవారు వృద్ధులు చానా ఇబ్బంది పడుతున్నారని వేణుని కలిసి తెలియజేయగా.. స్పందించిన వేణు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడటమే ఎమ్మెల్యే రాము లక్ష్యం.. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పనిచేద్దామని!! ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంకు సొంత నిధులతో మెట్లకు రీలింగ్ వేయించడంతో గ్రామ ప్రజలు పెద్దవారు వృద్ధులు గ్రామ ప్రజల కష్టాలు తీర్చడంలో వేణు ముందు ఉంటారని వృద్ధులు గ్రామ ప్రజలు ఆ దేవుడు ఎల్లవేళలా వేణు ని ఆయన కుటుంబ సభ్యుల్ని దీవించి ఆశీర్వదించాలని ఆయన మునుముందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మరియు సచివాలయం డాక్టర్ మరియు సిబ్బంది వేణుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎల్ సి ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యాన క్యాన్సర్ అవగాహన సదస్సు..



**గుడివాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** గురువారం మధ్యాహ్నం 2-30 గంటలకు గుడివాడ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల నందు లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారీ ఆధ్వర్యాన హెూమియో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి గారిచే కాన్సర్ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. తదుపరి 600 మంది విద్యార్థినులకు క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ డాక్టర్ లింగం నాగేంద్ర నాథ్ గారి సహకారంతో హెర్బల్ సోప్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమమునకు అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, సెక్రటరీ అన్నే నవీన్, జాయింట్ సెక్రటరీ అన్నే నీరజ, ఆర్.సి. ఉప్రదృష్ట రాంబాబు, మల్లంపల్లి వెంకట్రావు, ఎం. వీర శేఖర్, కృష్ణ రాజు మరియు స్కూల్ సిబ్బంది హాజరయ్యారు.

# ఆర్యవైశ్య వన సమారాధనకు రానున్న ఐఏఎస్ వి ఆర్ కృష్ణ తేజ



**విస్సన్నపేట,నవంబర్ 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో జరగనున్న ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమానికి వి ఆర్ కృష్ణ తేజ ఐఏఎస్ ను స్థానిక ఆర్యవైశ్య సామాజిక వర్గ పెద్దలు పట్టు శాలువాతో సత్కరించి మెమోటో అందించి సాదరంగా ఆహ్వానించారు. 10 వ తేదీ జరుగు ఈ కార్యక్రమానికి కుల బాంధవుడైన డిప్యూటీ సీఎం కే పవన్ కళ్యాణ్ ఓ ఎస్ డి కృష్ణ తేజ ను కుటుంబ సభ్యులతో తరలి రావాల్సిందిగా కేఎంఆర్ ఆర్యవైశ్య కళ్యాణమండపం చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు గోళ్ళ వెంకట గురునాథరావు ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు అనుమోలు శివ బాజీ తిరువూరు నగర పంచాయతీ కౌన్సిలర్ ఎన్ సురేంద్ర తదితరులు కోరారు

# 11న పి.ఎం. నేషనల్ అప్రెంటీస్ మేళా..




**గుడివాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా 11-11-2024 తేదీన కే. బి. ఆర్ గవర్నమెంట్ ఐటిఐ గుడివాడ నందు జరుగును. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను అప్రెంటిస్ గా చేర్చుకోవడం జరుగుతుంది. కావున ఐటిఐ పాస్ అయ్యి అప్రెంటిస్ పూర్తికాని అభ్యర్థులు అన్ని ట్రేడులవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావలసి ఉంది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాము. అభ్యర్థులు ఈ క్రింది లింకు ద్వారా https://www.aprenticeshipindia.gov.in/mela-registration రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని ప్రిన్సిపాల్ / కన్వీనర్ ఎల్. గౌరీమణి గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# గోవాడ చంటికి ఆత్మీయుల నివాళీ..



**గుడివాడ,నవంబర్ 7 (వార్తాప్రభ) :** కాపు నాయకుడు గోవాడ దుర్గానాగేశ్వరరావు (చంటి) గత కొద్దిరోజులుగా మెదడుకు సంబంధించిన వ్యాధితో విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. పట్టణ ప్రజలకు ఆయన చంటిగా సుపరిచితులు.. స్థానిక లక్ష్మీనగర్ కాలనీకి చెందిన చంటికి భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. చిరంజీవి ఫ్యాన్స్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యకలాపాలతో పాటు రాజకీయంగాను చురుగ్గా వ్యవహరించేవారు. దివంగత చంటి మృతి పట్ల రీగల్ షూ సెంటర్ అధినేత వాడరేవు రఘునాధరావు, జివిఆర్ వెల్‌ఫేర్ సొసైటీ చైర్మన్ గోకరకొండ బలరాం, కోన కేశవ, గుడివాడ తాలుకా ఎన్జీవో యూనిట్ అధ్యక్షులు షేక్ ఫరీద్‌భాషా, ఫ్రెండ్స్ ప్రోగ్రెస్సివ్ ఫ్రంట్ కన్వీనర్ డిఆర్‌బి ప్రసాద్, లక్ష్మీనగర్ కాలనీ ఉపాధ్యాయులు మోకా మాధవరావు తదితరులు చంటి మృతి పట్ల సంతాపం తెలియజేశారు. కాలనీలో నిర్వహించే ప్రతి అధ్యాత్మిక కార్యక్రమంలోను గోవాడ చంటి మరియు వారి సోదరులు చురుగ్గా వ్యవహరించేవారు..


IN THE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA

E.A No.: 64/2024
IN E.A No: 48/2024
IN E.P NO: 25/2017
IN O.S No: 1013 / 2015

Between :-
CHENNUPATI RAM MOHAN RAO, .... PETITIONER / D.H.R
And
Singam Swamy Nadhan Pillai and 3 others
......RESPONDENTS /J.D.Rs

To,
Dasari Sai Kumar, S/o Krishna Murthy, Hindu aged 59 years, SC railway Employee, T.No.22341, Working as MCM SSE/ Paint shop, Railway wagon workshop, Guntupally Village, Ibrahim patnam Mandal, Krishna district
....... 4TH RESPONDENT / 4th J.D.R

పై నెంబరు కోర్టు లో దావా నందు ఇ.పి పిటిషన్ వేయగా దానిలో 4వ రెస్పాండెంట్ / 4వ జె.డి.ఆర్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.20-11-2024న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది. (ది.05-11-2024న శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం) వాయిదా తేది: 20-11-2024

ఇట్లు:-
కందుల పార్ధసారది
పిటిషనర్ / డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
ఖుద్దుస్ నగర్, కేదారేశ్వరపేట,విజయవాడ-3
ఫోన్: 92906 62789


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188